నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
ఆదివారం | మార్చి 09, 2025 | www.navatelangana.com

బెల్లయ్య నాయక్‌కు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

- జిల్లా ఆదివాసి కాంగ్రెస్ అధ్యక్షులు లింగం నాయక్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌ను ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలని కేంద్ర పార్టీ అధిష్టానానికి , గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి , మంత్రులకు జిల్లా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ లింగం నాయక్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో ఆదివాసి లంబాడీలు ఉన్న ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీని బలపరిచి గెలిపియడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినంక ఇప్పటివరకు లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. ఇంతకుముందు రాజ్యసభ ఎంపీలు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీల్లో లంబాడీలకు అవకాశం ఇవ్వలేదని అన్నారు. బెల్లయ్య నాయక్ ఎల్‌హెచ్ పీఎస్ ను స్థాపించి గత 30 సంవత్సరాలుగా లంబాడాలను జాగృతి పరుస్తూ, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్నారని తెలిపారు. ఆదివాసి కాంగ్రెస్ బాధ్యతలను నిర్వహిస్తూ నిరంతరం లంబాడి జాతినీ రాజకీయ చైతన్యం కల్పిస్తూ, లంబాడి గిరిజన జాతులకు కాంగ్రెస్ విధివిధానాలను తెలుపుతూ ముందుకు వెళ న్నారుని అన్నారు. బెల్లయ్య నాయక్ కు ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ గా ఇచ్చి లంబాడలకు న్యాయం చేయాలని కోరారు.సమావేశంలో పట్టణ ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ రవి నాయక్ , మండల ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ తులసీ రామ్, జిల్లా ఆదివాసి కాంగ్రెస్ కోఆర్డినేటర్ రామచందర్ నాయక్ , పట్టణ ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి గుడి ఈవో ఉన్నట్టా లేనట్టా ?

నవతెలంగాణ -జడ్చర్ల

జడ్చర్ల పట్టణ నడి ఒడ్డున గల వెంకటేశ్వర స్వామి దేవాలయ యొక్క ఖర్చులు మరియు ఆలయ వనరులు లెక్క చూపడం లేదు అని గుసగుసలు మిగతా గుడిలో లాగా గుడి కమిటీ ఈవో మరియు పెద్దమనుషుల సమక్షంలో దేవాలయ కమిటీ సమక్షంలో లెక్కింపు జరుగుతుంది బ్రహ్మోత్సవాల సమయంలో దేవాలయానికి అధికంగా ఆదాయం వస్తుంది. అట్టి ఆదాయ వివరాలు అందరికీ తెలియాలి కానీ వెంకటేశ్వర స్వామి గుడి ఆదాయ వివరాలు మాత్రం ఎవరికి చెప్పడం లేదని ప్రజలు అనుకుంటున్నారు. అలా కాకుండా వెంకటేశ్వరస్వామి గుడి యొక్క హుండీ లెక్కింపు ను మారుతి భజన మండలి మరియు ఇతర గ్రామ పెద్దలను పిలిచి లెక్కించగలరు. ప్రతి సంవత్సరం ఎంత ఆదాయం వస్తుందని వివరాలు తెలియజేయాలి. వచ్చిన ఆదాయం గుడి అభివృద్ధి ఖర్చు పెడుతున్నారా లేదా అని వాపోతున్నారు. వెంకటేశ్వర స్వామి గుడి ఆలయ ఈవో లెక్కలు చెప్పాలని ప్రజలు తెలిపారు.లేనియెడల జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామనీ అంటున్నారు. ఈవో దీనిపైన వెంటనే స్పందించి వివరాలు వెల్లడించాలని కోరారు.

అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల మండలం నసరుల్లాబాద్ గ్రామంలో అర్ధరాత్రి దాదాపు 30 కింటల్లా రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తుండగా గ్రామస్తులు గమనించి అడ్డుకున్నారు పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యం వారికి చెందకుండా వారి కడుపు కొట్టి రేషన్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తూ పేదలను మోసం చేస్తున్నారు. పేదల రేషన్ బియ్యాన్ని సన్న బియ్యం గా మలిచి మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతున్నారు లబ్ధిదారులకు చెరవలసిన బియ్యం వారికి చేరకుండా వారికి కిలో రూ.10 ఇస్తూ దళారులు సన్న బియ్యం గా మార్చి మార్కెట్లో 50 రూపాయలకు అమ్ముతున్నారు. అక్రమార్జనకు అలవాటు పడ్డ దళారులు నిత్యం పేదల పొట్ట కొడుతూనే ఉన్నారు అధికారులు మాత్రం చూసి చూడనట్టు వదిలేస్తున్నారు దొరికిన రేషన్ బియ్యం ఎవరివి ఎక్కడికి వెళుతున్నాయి. అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు దొరికింది 30 క్వింటాల బియ్యం మాత్రమే కానీ దీని వెనకాల ఎవరున్నారు అనే కోణంలో విచారణ జరుగుతుంది. ఇలాంటి అక్రమ రవాణా ను అధికారులు అడ్డుకుని కఠినమైన చర్యలు తీసుకుంటే గాని ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని ప్రజలు అనుకుంటున్నారు.

గడ్డి వాము, ట్రాక్టర్ దగ్ధం



నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామం లో ప్రమాద వశత్తు గడ్డి వాము ట్రాక్టర్ దగ్దం అయినది ఇబ్రహీంబాద్ గ్రామాని కి చెందిన కొత్త కోట రంగారెడ్డి పొలం దగ్గర శనివారం మధ్యాన్నాం నిప్పు అంటుకొని గడ్డి వాము ట్రాక్టర్ కాలిపోయింది. చుట్టూ ప్రక్కల రైతులు వచ్చి మంటలను అర్పే ప్రయత్నం చేసిన మంటలు అరలేదు పైన కరంటు తీగలు ఉండడం వల్ల వైర్లు తెగి పడ్డాయి. విద్యుత్ అధికారులకు తెలిపితే విద్యుత్ సరఫరా నిలిపి వేయలేదు. సకాలంలో కరెంట్ తీసి ఉంటే ప్రమాదం ఎక్కువ జరగక ఉంటుందని స్థానికులు తెలిపారు. సుమారు మూడు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగింది. అని అంచనా ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

- సీఐటీయూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ మహబూబ్‌నగర్ డెస్క్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజాపూర్ మండల కేంద్రంలో ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ పాల్గొని మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళల పట్ల వివక్ష, అసమానతలు ప్రపంచంలోనే మన దేశంలోనే అత్యధికంగా ఉన్నాయి. పురుషులతో సమానంగా పనిచేస్తున్న వారి వేతనాలలో 40 శాతం మాత్రమే పొందుతున్నారు. అన్ని రంగాలలో మహిళలకు సమానమైన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిన అది అమలు కావడం లేదు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా రెగ్యులరైజ్ చేయాలన్నారు. వారికి కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలన్నారు. సామాజిక భద్రత కల్పించాలి.సామాజిక భద్రత, కార్మిక చట్టాలను వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు సావిత్రి, అమృత, పారేశా, జంగమ్మ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



ఘనంగా నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్



నవతెలంగాణ దినపత్రిక ఉమ్మడి మహబూబ్‌నగర్‌జిల్లా ప్రాంతీయ ప్రతినిధి ఏ.పరిపూర్ణం జన్మదిన వేడుక శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.రీజీయన్ మేనేజర్ ఎం. కార్తీక్ ఆధ్వర్యంలో సిబ్బంది పరిపూర్ణం చేత కేక్‌కట్ చేయించి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలంటూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డెస్క్ ఇన్‌చార్జి బుర్రి భాస్కర్, సబ్ ఎడిటర్లు, శ్రీనివాస్ యాదవ్, వీ.నాగరాజు, ధనుజయ్,డివిజన్ ఇన్‌చార్జి ప్రవీణ్, సిబ్బంది దిలీప్ కుమార్, వంశీ, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

- సీపీఐ(ఎం) నాయకులు
- మహిళా మణులకు ఘనంగా సన్మానాలు
- ఘనంగా సాంస్కృతిక ఉత్సవాలు


మహబూబ్‌నగర్‌లో..

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సమాజంలో మహిళలు సగభాగం అయినందున అన్ని రంగాలలో రాణించిన రోజే అభివృద్ధి చెందుతామని పాలమూరు విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ విభాగాధిపతి మాళవి జెర్రిపోతుల అన్నారు . శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాలేజీ గర్ల్స్ ఏ హాస్టల్స్ లో మహిళలు సమస్యలు పరిష్కార మార్గాలు అంశంపై సెమినార్ నిర్వహించారు.ఈ సెమినార్ కు ముఖ్యఅతిథిగా పాలమూరు యూనివర్సిటీ, హెచ్ఓడీ ఇంగ్లీష్ విభాగం, డాక్టర్ మాళవి జెర్రిపోతుల మాట్లాడుతూ, సమాజంలో మహిళలు సగభాగం, కావున మహిళలు చదువు ఉద్యోగాలు మాత్రమే కాకుండా, అన్ని రంగాలలో రాణించాలన్నారు. మహిళలు పనిచేస్తున్న దగ్గర కూడా వేధింపులు ఎక్కువగా ఉన్నాయి. ధైర్యంగా నిలబడి వాటిని ఎదుర్కోవాలని ఆమె అన్నారు.సమాన పనికి సమాన వేతనం కావాలని, మహిళలకు పని ప్రదేశాలలో భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ హెచ్ డబ్ల్యూ, మాధవి,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు, నాయకులు మనోహర్, పాలమూరు యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ బత్తిని రాము, పాల్గొన్నారు

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో యుటిఎఫ్ కార్యాలయంలో..

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో యుటిఎఫ్ కార్యాలయంలో..నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మాలవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఉమాదేవి అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శులు జయంతి, అర్చన, పార్వతి మహిళా సబ్ కమిటీ కన్వీనర్ ప్రభావతి, కో కన్వీనర్ కనకమ్మ, వివిధ మండలాల మహిళా నాయకులు పి రాధ, ఇందిర, శోభ, ఎం.రాధ, సునీత, హేమలత, నాగలక్ష్మి, గౌరమ్మ, ఇందిర లతోపాటు జిల్లా ఆఫీస్ బేరర్స్ డి అజయ్, హేమంత్ కుమార్, సుదర్శన్, శివరాజ్, ఎం శ్రీనివాస్,వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

శ్రీవాసవి డిగ్రీ పీజీ కళాశాలలో....

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం శ్రీ వాసవి డిగ్రీ పీజీ కళాశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసయ్య ,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి , అకాడమీకి డైరెక్టర్ రజినీకాంత్, ప్రిన్సిపాల్ కొండస్వామి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

పురుషాధిక్య భావజాల వ్యాప్తిని మహిళా ఉద్యమాలతో తిప్పికొట్టాలి.

. 114వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నేతృత్వంలో శ్రామిక మహిళల ఉద్యోగినులు డప్పులు మోగిస్తూ హక్కులకై నినదిస్తూ భారీ మహిళ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆస్పత్రి ప్రాంగణంలో ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ సమత కేక్ కటింగ్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఆటపాటలతో మహిళలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. అనంతరం కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆస్పత్రి బ్రాంచ్ అధ్యక్షులు గోపాల్ నాయక్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నేతల కోటేశ్వర్ రెడ్డి, వెంకటేష్ ల ఆర్థిక సౌజన్యంతో శ్రామిక మహిళ కార్మికులను సత్కరించి, మహిళా కార్మికులందరికీ కానుకలు, బహుమతులు,పండ్లు అందజేశారు.


జడ్చర్లలో..

హన్వాడ : మండల పరిధిలో ని తిరుమల గిరి గ్రామం లో బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులు గా పి బాలకిష్టయ్య సీపీఐ(ఎం) నాయకులు ఏ లక్ష్మయ్య, ఎం. రాములు హాజరై మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని అన్నారు మహిళలకు సత్కారలు కాదు అని పోరాట స్ఫూర్తి అని అన్నారు .అనంతరం మహిళలకు శాలువాలతో సన్మానించారు. దాచాకాపల్లి గ్రామం లో అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళల కు ముగ్గుల పోటీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడడం నిషేధం జరుగలంటే మహిళల తోటి సాధ్యమని పంచాయతీ కార్యదర్శి నర్మదా సూచించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి సుభద్ర ,మాజీ సర్పంచులు గిరిజమ్మ ,అంగన్వాడీ టీచర్ షమేనా భేగాం, ఆశా వర్కర్ పరమేశ్వరమ్మా ,ఫీల్డ్ అసిస్టెంట్ పి వెంకటయ్య, మహిళలు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : అంతర్జా తీయ శ్రామిక మహిళా దినోత్సవంను పురస్కరించుకొని శనివారం మహబూబ్ నగర్ మండలం మాచన్ పల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, ఉపా ధ్యక్షులు వి హన్మంతు లు మాట్లాడుతూ మహిళా సాధికారత ఆర్థిక స్వాలంబన కోసం పెద్ద పీట వేస్తు న్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు మహిళా హక్కులను మహిళా చట్టాలను రక్షించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గ్రామ సంఘం అధ్యక్షులు మమతా, వీవోఏలు రాజాలక్ష్మి, లక్ష్మీ, చెంద్రమ్మ, నర్సమ్మ, మొగులమ్మ, సత్యమ్మ, శంకరమ్మ, పాల్గొన్నారు.

జడ్చర్ల: మహిళలు,బాలికలపై జరుగుతున్న హింసను ప్రభుత్వాలు అరికట్టాలని జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ అన్నారు.అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా జడ్చర్ల మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కళాభవనం లో మున్సిపల్ శాని టేషన్ విభాగం మహిళా కార్మికులకు కేక్ కటింగ్ చేయించి ఘనంగాశాలువలతో సన్మాని ంచారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు, పట్టణ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు,ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఆకుల వెంకటేష్ మహేష్, కేశవులు, కృష్ణ,మహిళల కార్మికులు అంజమ్మ, భారతి,లక్ష్మమ్మ, ఇందిరమ్మ, స్వరూప,దేవమ్మఅలివేలు,అరుణ, శివలీల నర్సమ్మ, అనూష, చంద్రకళ,నాగమ్మ, బెల్లం జయమ్మ, మల్లేష్, బాల స్వామి, పాల్గొన్నారు



మహబూబ్ నగర్ : సమాజంలో మన చుట్టూ నిత్యం జరుగుతున్న వేధింపులు అత్యాచారాలను మహిళలు చైతన్యంతోటే ఎదుర్కోవాలని పాల మూరు విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం అధ్యాపకురాలు మాలవి అన్నారు. శనివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మరియు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (టిపిఎస్‌కె) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్స వం సందర్భంగా సాంస్కృతిక ఉత్సవాలు (మాట పాట ఆట) టిపిఎస్కే జిల్లా కార్యదర్శి వీ.కురుమూర్తి అధ్యక్షతన స్కౌట్ బిల్డింగ్ యందు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలమూరు యూనివర్సిటీ ఇంగ్లీష్ హెచ్‌వోడి అధ్యాపకురాలు మాలవి మాట్లాడుతూ మహిళలు ఇంటా బయట వివిధ రకాల వివక్షతలు, అణచి వేతలకు నిత్యం గురవుతున్నారన్నారు. మహిళలు వేసుకున్న పొట్టి బట్టల వల్ల అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు.మహిళలు జానపద నృత్యాలు, బతుకమ్మ, కోలాటాలు, జానపద గేయాలు తదితర సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వివిధ విభాగాలలో పాల్గొన్న వారికి మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. మహిళలను సన్మాని ంచారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఏ.రాములు,సీఐటీయూ నాయకులు కిల్లె గోపాల్, రిటైర్డ్ గజిటెడ్ హెడ్మాస్టర్ రామదాసు, యూటీఎఫ్ నాయకులు సుదర్శన్, ఖాదరయ్య,శ్యామ్, ఎస్ఎఫ్ఐ నాయ కులు భరత్, నంద్,పాలమూరు యూని వర్సిటీ విద్యార్థి రామ్, టిపిఎస్‌కే నాయకులు బాలచంద్రుడు కురుమయ్య, గోపాల్, కళాకారులు విజయ, భారతి, రమాదేవి, అఖిల, నవిత,అర్చన శ్వేత, రేణుక, కవిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : మహిళలు లేనిదే మనము లేమని తల్లితండ్రుల తరువాత గురువులు అని బాలా నగర్ ఎస్సై లెనిన్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం బాలానగర్ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి బాలానగర్ మార్కెట్ చైర్మన్ అశ్విని అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వివిధ గ్రామాలకు చెందిన ఆశా వర్కర్లు. అంగన్వాడీ టీచర్లు.ప్రతి డిపార్ట్మెంట్ కు సబంధించిన మహిళలు హాజరయ్యారు.కార్యక్రమంలో ఎంపీపీఓ విజయ కుమారి, ఎంపీడీవో అనిల్ కుమార్ రెడ్డి. బాలానగర్ గ్రామ కార్యదర్శి జగన్ నాయక్ తో వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజర య్యారు.అనంతరం బాలానగర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలికల పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.


బాలానగర్‌లో..


మహబూబ్‌నగర్‌లో..


మహబూబ్‌నగర్‌లో..

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- టిడబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య
- రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయ్ కుమార్



నవతెలంగాణ- మహబూబ్ నగర్

జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టి డబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయ్ కుమార్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జి డబ్ల్యూ జిల్లా కమిటీ అధ్యక్షులు వాకిటి అశోక్ కుమార్ ,కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో మీడియాకు గడ్డుకాలం ఏర్పడిందన్నారు.మన ఫెడరేషన్ సంఘం ఒక్కటే జర్నలిస్టుల సమస్యలు తీర్చడంలో ముందుందని గుర్తు చేశారు. ఇండ్ల స్థలాలు గాని హెల్త్ కార్డులు గాని అర్హులైన ప్రతి జర్నలిస్ట్ కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు అందరు బిపిఎల్ క్రింద నే వస్తారన్నారు. జర్నలిస్ట్ లకు బిపిఎల్ కోటా లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇండ్ల స్థలాల పట్టాలు జర్నలిస్టుల కోటా కింద ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రైల్వే పాసులు పునరుద్ధరించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్ట్ లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. జర్నలిస్టులకు రోజు రోజుకు గౌరవం లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వాలు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .ఇతర రాష్ట్రాల తరహాలో జర్నలిస్టులకు రిటైర్మెంట్ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేరళ,కర్ణాటక తమిళనాడులో చట్టం చేసి త ద్వారా జర్నలిస్టులకి ఇండ్లు హెల్త్ కార్డులు ఇండ్లను కట్టించి ఇస్తుందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకి అక్రిడికేషన్ కార్డులు ఇప్పించిన ఘనత టిడబ్ల్యూజేఎఫ్‌దే అన్నారు. బీజేపీ ప్రభుత్వం కులాల మతాల పేరుతో రాజకీయం చేస్తుందని మండిపడ్డారు.రాష్ట్రం లో మీడియా పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఈ విషయంపై ఉద్యమం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. జర్నలిస్టులకు రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యల పైన జిల్లా ప్రత్యేక దృష్టి పెట్టి పట్టుదలతో సమస్యలను తీర్చాలని జిల్లా కమిటీని కోరారు. జర్నలిస్ట్ లకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైల్వే పాస్ రాయితీనీ రద్దు చేసిందని తెలిపారు. పెద్ద పెద్ద కంపెనీలకు రాయితీలు ఇచ్చి జర్నలిస్ట్ లకు ఇచ్చే రైల్వే పాస్ రాయితీనీ రద్దు చేయడం దారుణం అన్నారు. కులాల మతాలను విభజించి బిజెపి ప్రభుత్వం రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. భవిష్యత్తులో టిడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వాన్ని పెంచి అతిపెద్ద సంఘంగా ఏర్పాటు కోసం ప్రతి ఫెడరేషన్ కృషి చేయాలని జిల్లా కమిటీ నీ కోరారు.అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వాలు మారినా జర్నలిస్ట్ ల స్థితి గతులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఎలక్షన్లలో ఎన్నో వాగ్దానాలు ఇచ్చి నేడు ప్రభుత్వాలు జర్నలిస్ట్ లను మోసం చేస్తున్నారన్నారు. జిల్లాల కమిటీలను బలోపేతం చేయాలని సభ్యత్వాలు పెంచాలని కోరారు. మూడు నియోజక వర్గాల వారీగా బాధ్యతలు పంచుకొని మండలాల వారీగా ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షులు వాకిటి అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం లో జిల్లాలలో నేడు ఫెడరేషన్ ఒక్కటే జర్నలిస్ట్ ల సమస్య లపై పోరాటం సాగిస్తున్నదని తెలిపారు. ఏన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది నాయకులు మారినా సరే ఒక్క సారి అధికారం లోకి వస్తె బినామీల. పేర్ల 100 ల ఎకరాలు.. వేల కోట్ల ఆస్తులు సంపాదిస్తారనీ ఆరోపణలు ఎన్నో ఉన్నాయి . జర్నలిస్ట్ లకు మాత్రం జర్నలిస్ట్ కోటాలో స్థలాల పట్టాలు ఇచ్చి రాజకీయం చేస్తారని మండి పడ్డారు. జర్నలిస్ట్ లకు ఇచ్చిన హెల్త్ కార్డులు కూడ ఏ కార్పోరేట్ ఆసుపత్రి లో పని చేయడం లేదని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్ట్ లకు రక్షణ చట్టం కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.మొలకల పల్లి గోపాల్ కారదర్శి మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ ల అనేక సమస్యల పై సంఘం పోరాటాలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో బలమైన సంఘం గా టి డబ్ల్యూ జె ఎఫ్ ను నిర్మాణ పరంగా రాబోయే కాలంలో ప్రతి జర్నలిస్ట్ పని చేయాలనీ పిలుపు నిచ్చారు. జిల్లాలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని తెలిపారు.ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూ జె నాయకులు ఉమామహేశ్వర్ రావు ,జిల్లా సీనియర్ జర్నలిస్ట్,నాయకులు మంగళ గిరి యాదగిరి ,రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం డి రఫీ,జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గండీటి నరసింహ, కోశాధికారి ఎం. వేణుగోపాల్,ఉపాధ్యక్షులు సి ఆనంద్, సంయుక్త కార్యదర్శులు ఎం. దాసు, జీ.రామకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు పసుపుల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి రాం మోహన్,జిల్లా నాయకులు రామకృష్ణారెడ్డి, మోహన్ గౌడ్,జీ. ఆనంద్,బుర్రి భాస్కర్, నరసింహలు తదితరులు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

తెలంగాణకు 6 రేట్లు అధికంగా కేంద్ర బడ్జెట్

- కేంద్ర రైల్వే,సమాచార,ప్రసార, ఎలక్ట్రానిక్స్, ఐ.టి.
- మంత్రి అశ్విని వైష్ణవ్
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న పారిశ్రామికవేత్తలు
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం కేటాయించిన నిధుల కన్నా నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణకు ఆరు రేట్లు అధికంగా కేటాయించిందని కేంద్ర రైల్వే సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్ ఐ.టి.,మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. శనివారం మహబూబ్ నగర్ మండలం దివిటిపల్లిలో రూ. 3,225 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు కానున్న "అమరరాజా గిగా ఫ్యాక్టరీ - 1", "ఆల్టిమిన్ ప్రైవేట్ లిమిటెడ్", "లోహమ్ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్", "ఎస్సెల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్" ప్లాంట్లకు కేంద్ర రైల్వే,సమాచార,ప్రసార, ఎలక్ట్రానిక్స్, ఐ.టి. మంత్రి అశ్విని వైష్ణవ్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ లో ఆయన మాట్లాడుతూ స్టీల్,రసాయనాలు మాదిరిగా బ్యాటరీ, సెల్ టెక్నాలజీ పై నేటి కాలం లో నూతనంగా పరిశోధన,అభివృద్ధి చేయాల్సి ఉందని అన్నారు


అమరరాజా గిగా ఫ్యాక్టరీ -1 కు దివిటీ పల్లి లో

10 సంవత్సరముల క్రితం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో తెలంగాణ,ఆంధ్రకు కలిపి రైల్వే బడ్జెట్ లో 886 కోట్ల రూ.లు కేటాయిస్తే, భారత దేశ ప్రధాని నరేంద్ర మోడి ప్రభుత్వం కేవలం ఒక్క తెలంగాణ రాష్ట్రం లో రైల్వే కు 6 రెట్లు 5337 కోట్ల రూ.లు బడ్జెట్ కేటాయింపు చేసిందని అన్నారు. భవిష్యత్ అభివృద్ధిని దృష్టి లో ఉంచుకొని రైల్వే స్టేషన్ ఆధునీకరణ కు మంచి డిజైన్ రూపొందించాలని ఆర్కిటెక్ట్ లను,కలెక్టర్ ను కోరారు. అమరరాజ కంపెనీ లో 80 శాతం మంది మహిళా ఉద్యోగులు ఉన్నారని ప్రస్తావించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మలా జగ్గా రెడ్డి,మహబూబ్ నగర్ ఎంపీ.డి.కె.అరుణ,మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఐ.టి.,పరిశ్రమలు ,వాణిజ్య,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పై విశ్వాసం ఉంచి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్న పారిశ్రామి కవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటాం.ఇతర రాష్ట్రాలకు ధీటుగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణకు కేంద్రం అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నా తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించాలని కోరారు ఐదేళ్లలో రెండు దశల్లో విస్తరించనున్న ఈ పరిశ్రమకు ఏడాదికి 12.50 లక్షల టన్నుల వ్యర్థాలను ప్రాసెసింగ్ చేసే సామర్థ్యం ఉంది. సుమారు 120 మందికి ఉపాధి లభించనుంది. "సెల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్"క్యాన్స్, క్యాప్స్ తయారీ సంస్థ. ఇది నికెల్ పూతతో స్టీల్ క్యాన్లు, లిథియం అయాన్ సెల్స్ కోసం క్యాప్స్ ను ఉత్పత్తి చేయనుంది. రూ.23 కోట్ల వ్యయంతో 6 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ ప్లాంట్ ద్వారా 150 మందికి ఉపాధి కల్పించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి. జానకి, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మలా జగ్గా రెడ్డి,ఎం.పి. డి.కె.అరుణ,స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి,టి.జీ. ఐఐ సివిసి.అండ్ ఎం.డి విష్ణువర్ధన్ రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,పరిశ్రమల శాఖ జి.ఎం.ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రక్తదానంతో ప్రాణదానం



నవతెలంగాణ-పెబ్బేరు

మండలంలోని కంచిరావుపల్లిలో తెలుగు పండితుడు దివంగత ఓరుగంటి విజయకుమార్ శర్మ 5వ వర్ధంతిని పురస్కరించుకొని నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయకుమార్‌శర్మ సతీమణి హేమలత పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ముందుకొచ్చి రక్తదాన శిబిరం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రక్తదానంతో ఒకరికి ప్రాణ దానం చేసినట్లన్నారు. ఈ సందర్భంగా రక్త దానం చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ రాధ యాదగిరి, నేస్తం ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ , ఎల్లారెడ్డి, సునీత, శివ, మహేష్, కమార్, అశోక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సీపీఎం నాయకుల ఇంటింటి సర్వే

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే కార్యక్రమం శనివారం రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సీపీఎం గ్రామ కన్వీనర్ బాలగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రుణమాఫీ, రైతు భరోసా, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఆత్మీయ భరోసా అసంపూర్తిగా ఇవ్వడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారన్నారు, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంలో కాలయాపన చేస్తూ ప్రజలను మనోవేదనకు గురి చేస్తుందన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం కోసం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు వి.కృష్ణయ్య, నాగరాజు, గ్రామ కమిటీ సభ్యులు వెంకటస్వామి, వి.తిరుపతయ్య, మేస్త్రి కృష్ణయ్య పరమేష్, సురేష్ , మహిళా సంఘం నాయకురాలు రాణి, ఉమేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హామీతో నిరాహార దీక్ష విరమణ



మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రమిస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని గోపాల్దిన్నె గ్రామంలో సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రెండు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. శనివారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు నిరాహార దీక్షా శిబిరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క బస్సు మాత్రమే వస్తుందని మరో మూడు బస్సులు నడిపించాలని, గోపాల్‌దిన్నే నుంచి పుల్గర్‌చర్ల, కల్వరాల్ల గోవర్ధనగిరి గ్రామాలకు, కల్వరాల, గోవర్ధనగిరి లింకు బీటీ రోడ్లు నిర్మించాలని, 357 సర్వేనెంబర్ భూ సమస్యలు పరిష్కరించాలని, అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లు , ఇందిరమ్మ ఇండ్లు, రైతులందరికీ రుణమాఫీ, రైతు భరోసా చేయాలని మంత్రికి వనతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చి దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసమిచ్చి దీక్షను విరిమింప చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్‌రెడ్డి, గ్రామ నాయకులు శేఖర్‌రెడ్డి, వెంకటయ్య, నిరంజన్, భాస్కర్, రంగస్వామి గౌడ్, చంద్రయ్య రాముడు, కుర్మయ్య అబ్దుల్లా, కృష్ణయ్య, వెంకటేష్, మౌలాలి, నారాయణ, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధన్ గిరి గ్రామంలోని బొలెమోని వెంకటస్వామి ఇంట్లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను, పంటలు ఎండిపోకుండా జూరాల నీరు విడుదల చేయించాలని రైతులు, కార్యకర్తలు మంత్రి దృష్టికి తెచ్చారు. పసుపుల బ్రాంచ్ కెనాల్ దగ్గర కేఎల్ఐ కాలువ ద్వారా కల్వరాల వరకు తీసుకొచ్చి అక్కడ నుంచి గోపాల్ దిన్నె రిజర్వాయర్ లోకి వదలడం జరుగుతుందన్నారు. రైతులు పంటలు ఎండకుండా అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. రెండో పంటకు నీటి కొరత వల్ల సాగునీరు వారాబంది పద్ధతిలో విడుదల చేయడం జరుగుతుందన్నారు. గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే, సంక్షేమ పథకాలు రానివారు వివరాలను సేకరించి తను దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ పెంటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోలమోని వెంకటయ్య, ఎస్.వెంకట స్వామి, సురేందర్ బాబు, చుక్క కర్ణాకర్, సుధాకర్ రెడ్డి, కార్యకర్తలు గట్టు రాజయ్య, ఎల్లయ్య, కమ్మరి స్వామి, దర్గేష్, నవీన్ ,నారాయణ, కోల గారి కృష్ణయ్య భాస్కర్ రెడ్డి, బాల పి రు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల పవిత్రతను కాపాడుకుందాం

- ఎస్పీ రావుల గిరిధర్
- శ్రీరంగాపురం రంగనాథ ఆలయంలో శ్రమదానం



నవతెలంగాణ-పెబ్బేర్

ఆలయాలు, ప్రార్థన స్థలాల పవిత్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం ఆయన శ్రీరంగాపురం మండల కేంద్రంలోని రంగనాథస్వామి ఆలయాన్ని సందర్శించి, పోలీసు సిబ్బంది, నిస్వార్థ స్వచ్ఛందసంస్థ సభ్యులు, ఆలయ సిబ్బందితో కలిసి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా వారు ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గుడి గోపురాలు, ప్రార్థన స్థలాలు, మన వారసత్వ సంపదలన్నారు. దాదాపు నాలుగు వందల సంవత్సరాల చారిత్రక నేపథ్యం గల శ్రీరంగాపురం శ్రీరంగనాథ ఆలయం అద్భుత శిల్ప సంపదతో వనపర్తి జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పర్యాటక కేంద్రంగా వెలుగొందుతోదన్నారు. త్వరలో ఆలయ జాతర ఉన్నందునఈ ఆలయ పరిసరాలను భక్తులతో పాటు గ్రామస్తులు పరిశుభ్రంగా ఉంచి ఆలయ పవిత్రతను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ, నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు, రాజశేఖర్, కార్తీక్, కళ్యాణ్, అంజి, అరవింద్, ఆలయ , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కంట్రోల్ రూం

- మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరుమున్సిపాలిటీలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం పురపాలక కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మంచి నీటి సరఫరా విషయములో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, తగు జాగ్రత్తలు తీసుకుంటూ గాను, ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరించేందుకు అత్యవసర సేవలకు గాను పెబ్బేరు పురపాలక కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కావున పెబ్బేరు పట్టణ ప్రజలు మంచినీటి సరఫరా విషయములో ఏవేని సమస్యలు ఉంటే వెంటనే కార్యాలయములో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నెం. 9533332326 కు తెలపాలని పేర్కొన్నారు.

జగ్జీవన్‌రామ్ విగ్రహ ఏర్పాటు కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండలంలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డ్‌లో జరిగిన సన్నాహక సమావేశంలో పెబ్బేరు, శ్రీరంగాపురం ఉమ్మడి మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు పాల్గొని బాబు జగజీవన్ రామ్ విగ్రహ ఏర్పాటు కమిటీని ఎన్నున్నారు. అధ్యక్షుడిగా జి.సంతోష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా శ్యాంసుందర్, మొగులన్న, ప్రధాన కార్యదర్శిగా ఎం.రాజశేఖర్, సంయుక్త కార్యదర్శులు టి.భాస్కర్, ఈశ్వర్, కోశాధికారిగా ఎద్దుల సాయినాథ్, ఈసీ మెంబర్స్‌గా దీపం వెంకటరమణ, గంధం లక్ష్మన్న, వసంత్‌రావు, భాస్కర్, ప్రసన్నకుమార్, టి.అశోక్, జగదీష్ రామకృష్ణ, టి.సురేష్, వెంకటేష్, బక్కన్న, రామకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ గంధం అరుణ్, ముఖ్య సలహాదారులు జి.బాలస్వామి, జి.మన్యం, వెంకటేష్, పెద్దింటి చంద్రయ్య, మిద్దె రాములు, మీడియా కన్వీనర్ నలవాల విజయ్, కో కన్వీనర్ గాడిమోడీ మన్నెంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పెబ్బేరు, శ్రీరంగాపురం మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

- సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ
- వనపర్తిలో ప్రజా సమస్యల పరిశీలన



వనపర్తి పట్టణంలో పర్యటిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, జిల్లా నాయకులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ప్రజలకు మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. శనివారం ఆయన వనపర్తి జిల్లా జిల్లా కేంద్రంలోని హరిజనవాడ, గాంధీనగర్‌లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యాపారుల కొరకు ఏర్పాటు చేసినమార్కెట్‌ను పరిశీలించారు. చిట్యాల దగ్గర గల డబుల్ బెడ్ రూం, పీర్లగుట్ట డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి అక్కడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జంగాలగుట్ట దగ్గర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. పాలిటెక్నిక్ కళాశాల ముందు చిరు వ్యాపారుల డబ్బాల తొలగింపుపై చిరు వ్యాపారులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యలపై, ఆందోళనలు పోరాటాలపై రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా వనపర్తి పట్టణంలో పర్యటించినట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం అయ్యే విధంగా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎస్సీ వాడలో సర్వే చేయడం జరిగిందని అక్కడ ప్రధానంగా స్మశాన వాటిక లేదని స్మశానానికి స్థలం కేటాయించాలని, అదే విధంగా ప్రజలు లోవోల్టేజ్ సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించాలన్నారు. కందకం పూడ్చివేసి ఆ స్థలంలో నిర్మించిన కూరగాయల మార్కెట్ మధ్యలోనే ఆగిపోయిందని దానిని తొందరగా పూర్తి చేసి ప్రారంభించాలన్నారు. అదేవిధంగా మటన్, చేపల మార్కెట్ పనులు ప్రారంభించి వ్యాపారులకు అప్పగించాలని ఆయన అన్నారు. చిట్యాల దగ్గర గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర 27 బ్లాక్ లలో గల కాలనీలో 10,12 బ్లాక్ వరకే నీటి సరఫరా జరుగుతుందని మిగతా వారికి నీరు అందడం లేదని ముందు బ్లాక్‌ల వద్దకు వెనకాల బ్లాక్ లవారు వచ్చినట్లయితే వారి మధ్య ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. ఈ కాలనీలో మరుగు దొడ్ల సమస్య తీవ్రంగా ఉందని, సీసీ రోడ్ల నిర్మా ణం ఇంతవరకు జరగలేదని, వీధి దీపాల కరెంటు కొరత వేధిస్తుందన్నారు. కాలేజీలో వృధాగా ఉన్నషెడ్‌లో రేకులు వేసినట్లయితే చిన్న చిన్న ఫంక్ష న్లు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని, బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలని, రేషన్‌షాఫ్, అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గ్యాస్ సబ్సిడీ రావడంలేదని వెంటనే సబ్సిడీ వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలన్నారు. మహిళలకు నెలకు 2500 ఇవ్వా లని, వృద్ధులకు 4000 రూపాయలు ఇవ్వాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని, 200 యూనిట్లకు ఉచిత కరెంటు అందడం లేదని వెంటనే వారికి ఉచిత కరెంటు అదే విధంగా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు పీర్లగుట్టలో కూడా ఇదేవిధంగా చాలామంది చాలా రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. చీరలు కట్టుకొని స్నానాలు చేస్తున్నారని మంచినీటి సమస్య మరుగుదొడ్ల సమస్య వారిని వేదిస్తుందని ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు అధికారుల దేనని ఆయన అన్నారు. దీనిపై ఎమ్మెల్యే, కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ముందు డబ్బాలు ఏర్పాటు చేసుకొని జీవనాన్ని కొనసాగిస్తు న్న చిరు వ్యాపారులకు మూడు నెలలలో మీ డబ్బాలను మీకు ఏర్పాటు చేసి ఇస్తామని చెప్పి నాలుగు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు వారి డబ్బాలను ఏర్పాటు చేయకుండా వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారికి హామీ ఇచ్చిన ప్రకారం డబ్బాలను ఏర్పాటు చేసి వారి జీవితాలను ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చి సంవత్సరం గడిచిన సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన అన్నారు.

అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇతర దేశాలలో పని దినాలను, పని సమయాలను తగ్గిస్తుంటే మనదేశంలో మాత్రం పని భారం పెంచడమే కాక పని గంటలను పని దినాలను పెంచుతున్నారన్నారు. మహిళలకు భద్రత కరువైందని ఈ దేశంలో అత్యాచారాలు, హత్యలు, యాసిడ్ దాడులు, కుల దురహంకారం పెరి గి పోతున్నాయని బీజేపీ ప్రభుత్వం మనువాద ముసుగులో ఉందని ప్రభుత్వం చట్టాలను ఒగా వ్యవహరించడం లేదని ఈ ప్రభుత్వాలు కఠినంగా చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు బయట పనిచేస్తూ ఇండ్లలో పనిచేస్తున్నారని వారికి పని భారం అధికమవుతుందని కేంద్ర ప్రభుత్వం పని భారాన్ని తగ్గించాలని స్త్రీ పురుషులు లేని అసమానతలను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జబ్బార్, ఏ.లక్ష్మి, మండ్ల రాజు, పట్టణ కార్యదర్శి పరమేశ్వర చారి, పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్, జి.బాలస్వామి, గంధం గట్టయ్య, నందిమల్ల రాములు, శ్రీను, జి.బాలరాజు, రాబర్ట్, మన్యం, సాయిలీల, కవిత, రేణుక, ఉమా, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్న సీపీఎం నాయకులు

ఈనెల 31 వరకు అర్హులందరికీ రైతు భరోసా

- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ-వీపనగండ్ల

అర్హులైన రైతులందరికీ ఈ నెల 31 వరకు రైతు భరోసా డబ్బులు వారి ఖాతాలో జమ చేస్తామని ఆందోళన చెందవద్దని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో సీసీ రోడ్లు, పాఠశాల కాంపౌండ్ నిర్మాణానికి, గోపాల్‌దిన్నేలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన, గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం, గోవర్ధనగిరి గ్రామంలో సీసీ రోడ్లు, గోవర్ధనగిరి నుంచి రంగవరం వరకు అసంపూర్తిగా ఉన్న బీటీ రోడ్డు, పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గోపాల్‌దిన్నే రైతు వేదికలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా ఒకే కుటుంబంలో ఉన్న రైతులందరికీ రెండు లక్షల లోపు రుణమాఫీ చేశామన్నారు. కొన్ని సింగిల్ విండో కార్యాలయాల్లో తప్పిదాల వల్ల రైతులకు రుణమాఫీ కాలేదని, వారి వివరాలు సేకరించి అందరికీ రుణమాఫీ చేస్తామన్నారు. రైతు భరోసా మూడు ఎకరాల లోపు రైతులకు జమ చేయడం జరిగిందని, 31 వరకు రైతులందరి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిందన్నారు. వాటిని అధిగమిస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. గ్రామాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. గ్రామంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 సిలిండర్, రుణమాఫీ, రైతు భరోసా సంక్షేమ పథకాలు అమలు కానీ రైతుల వివరాలను ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామనిన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల మాజీ అధ్యక్షుడు వల్లభాపురం నారాయణరెడ్డి, పానగల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొల్లారం సుదర్శన్ రెడ్డి, బస్వరాజ్ గౌడ్, ఎస్.రవీందర్ రెడ్డి, వెంకట్రాజయ్య, చక్ర వెంకటేష్, రమేష్ గౌడ్, అఖిల్, బిచ్చన్న సాగర్, కొర్లకుంట గోపాల్ నాయక్, వల్లభాపురం తండా గోపాల్ నాయక్, వెంకటస్వామి, నాయకులు మాజీ ఎంపీటీసీ పెంటయ్య బొలమోని వెంకటయ్య, చుక్క కర్ణాకర్, సుధాకర్ రెడ్డి, గట్టు రాజయ్య, కమ్మరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆల పీఏకు బీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు

నవతెలంగాణ -మదనాపురం



దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పీఏ రాజాగౌడ్‌కు ఆయా మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు, పార్టీ శ్రేణుల ద్వారా శనివారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి రాజాగౌడ్‌కు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



వనపర్తిలో కాలనీ మహిళలను సన్మానిస్తున్న ఐద్వా నాయకులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో చిట్యాల డబుల్ బెడ్ రూమ్, ఇందిరా కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాయిలీల, ఏ.లక్ష్మి మాట్లాడుతూ మహిళలను మహిళా దినోత్సవం రోజున మాత్రమే గౌరవించడం కాదు ప్రతిరోజు గౌరవించాలన్నారు. ఆడపిల్లలను పుట్ట నిద్దామని, వారిని చదవనిద్దామని, ఎదగనిద్దామనె నినాదంతో ముందుకు వెళ్తున్నా మహిళకు సమానత్వం లేదని వారన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందు ఉంటున్నారని, స్త్రీ లేనిదే సమాజం లేని సృష్టికి మూలమని అలాంటి స్త్రీని గౌరవించడం ముఖ్యమని వారన్నారు. స్త్రీలను పురుషులతో పాటు సమానంగా చూడాలని, సమాజంలో సగభాగం స్త్రీలు ఉన్నారని మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా కాలనీమహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సైదా బేగం, జ్యోతి, సుమలత, అలివేల, కళ్యాణి, రాధా, ఆశ, మన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో...

పాన్‌గల్: మండలంలోని తెల్ల రాళ్లపల్లి తండాలో గ్రామ ఐద్వా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి గ్రామ మాజీ సర్పంచ్ శాంతమ్మ, ఐద్వా గ్రామ కార్యదర్శి చిట్టెమ్మ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో వైఫల్యం చెందారన్నారు. చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, డిమాండ్ చేశారు. అనంతరం గ్రామంలోని మహిళా ఉద్యోగులు, మహిళా మాజీ ప్రజాప్రతినిధులనుఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కురుమన్న, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాల్యానాయక్, మహిళలు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

వీపనగండ్ల: మహిళలకు చట్టసభలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు అన్నారు. చిన్నంబావి మండల కేంద్రంలోని రత్నగిరి కాలనీలో సీపీఎం చిన్నంబాయి మండల కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు, మండల కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ సమాన పనికి సమాన హక్కు కావాలని ,పని గంటలు తగ్గించాలని, పురుషులతో సమాన హక్కులు ఉండాలని పోరాట ఫలితంగా మార్చి 8న దినోత్సవం నాటి నుంచి నేటి వరకు జరుగుతుందన్నారు. మహిళలకు చట్టసభలో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని, మహిళలపై అత్యాచారాలు అరికట్టాలని, సమాన పనికి, సమాన వేతనం పురుషులతో పాటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేటికీ మహిళలను చిన్న చూపు చూడడం శోచనీయమన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రభుత్వమే ఘనంగా జరిపి చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు జి వెంకటస్వామి, కే.వెంకటస్వామి, ఎం.వెంకటస్వామి, రాముడు, పర్వతమ్మ, వై.సుగుణమ్మ బుచ్చమ్మ, హుస్సేనమ్మ దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో...

పెబ్బేరు : పెబ్బేరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చౌరస్తా లో నిర్వహించిన కార్యక్రమంలో పేద వృద్ధ మహిళలను సన్మానించి చీరలు పంపిణీ చేశారు.

జీవితాన్ని చదివిన వారే సమాజ మార్గదర్శకుల

జీవన విధానంలో జీవితాన్ని చదివిన వారే సమాజ మార్గదర్శకులని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వనపర్తి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వృద్ధ మహిళలను ఘనంగా సత్కరించి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఏ రంగంలోనైనా కష్టాన్ని ఎంచుకొని జీవించేవారు గొప్ప వారు అన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని సూచించారు. ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణానికి చెందిన వృద్ధ మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రే స్వామి, కౌన్సిలర్ ఎల్లారెడ్డి, పార్టీ పట్టణ మండల అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి వనం రాములు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి అని జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పురపాలక మహిళ కార్మికులను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సారాధ్యంలో మహిళల అభివృద్ధికి అభ్యున్నతికి కృషి చేస్తుంది అన్నారు. మహిళల స్వయం శక్తితో ఎదిగి అన్ని రంగాలలో రాణిస్తూ ముందుకు పోవాలన్నారు. అందుకు ప్రభుత్వ సహకారం ఉంటుంది అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు గౌని ప్రమోదిని, మాజీ కౌన్సిలర్ అక్కమ్మ, పెబ్బేరు పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు, సంఘం సభ్యులు కార్మికులు తదితరులు ఉన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పెబ్బేరు పురపాలక కేంద్రంలోని మాస్టర్ మైండ్ హైస్కూల్‌లో మహిళా ఉపాధ్యాయులను కరస్పాండెంట్ లావణ్య రంగారెడ్డి ఘనంగా సన్మానించారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని సమాజంలో మహిళలకు గౌరవం కల్పించాలి అన్నారు. ఆడపిల్లలను ప్రతి ఒక్కరిని మంచిగా చదివించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.



వీపనగండ్లలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు



మహిళలను సన్మానిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



మహిళలను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు



పెబ్బేరులో మహిళా టీచర్లకు సన్మానం



పాన్‌గల్ మండలం తెల్లరాళ్లపల్లిలో..

మహిళా హక్కుల సాధనకై పోరాటాలకు సిద్ధంకండి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

మహిళా హక్కుల సాధనకై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు పిలుపునిచ్చారు. శనివారం కొల్లాపూర్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత అని మహిళా దినోత్సవం అని పాలక పార్టీలు ఉపన్యాసాలే తప్ప మహిళలను సమానత్వం సామాజిక బాధ్యతతో చూసే దాంట్లో పాలక ప్రభుత్వాల యొక్క నిర్లక్ష్యం నేటికీ కనబడుతుందన్నారు. భవిష్యత్తులో వాళ్ళ హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. తదనంతరం ఉమ్మడి మహబూబ్‌నగర్ మొదటి సీపీఐ(ఎం) కార్యదర్శి కే.కృష్ణన్న 19వ వర్ధంతి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివ వర్మ, జిల్లా కమిటీ సభ్యులు తారా సింగ్, టౌన్ కార్యదర్శి ఎండి.సలీం, మండల నాయకులు బాలపీర్, రాజు, జల్లాపురం సురేందర్, నరసింహ, వెంకటస్వామి, సతీష్, సంజీవ్, సాయికుమార్, మహిళా సంఘం నాయకురాలు పార్వతమ్మ, మహేశ్వరి, వెంకటమ్మ, చంద్రకళ, రజిత, లక్ష్మి, చెన్నమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

భూమి హక్కుల సాధన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

కోడేరు మండల పరిధిలోని నర్సాయిపల్లిలో గత శతాబ్ద కాలంగా సాగు చేస్తున్న దేవాదాయ భూములకు తాము చెల్లిస్తున్న శిస్తుకు రసీదులు ఇవ్వాలని డిమాండ్‌తో రైతులు భూ హక్కుల సాధన కమిటీగా 15 మందితో కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న స్థానిక సమస్యల సర్వేలో భాగంగా కోడేరు మండల కార్యదర్శి పి.నరసింహ ఆ గ్రామానికి వెళ్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తాము సాగు చేస్తున్న భూములకు చెల్లిస్తున్న కిస్తు డబ్బులకు రసీదులు ఇవ్వాలనే డిమాండ్‌తో అధికారులపై ఒత్తిడి తేవడం కోసం తాళ్ళ స్వామి కార్యదర్శిగా 15 మందితో భూముల హక్కుల సాధన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఐక్యంగా నిలబడి సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈనెల 17న స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి రైతు వ్యక్తిగత దరఖాస్తు ఇవ్వాలని కోరారు. వంద సంవత్సరాలకు పైగా సాగు చేస్తున్న ఈ భూములపై రికార్డు ప్రకారం ఎలాంటి హక్కులు లేకపోవడంతో రైతులు గట్టుకు రాళ్ళు మోసినట్లు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అధ్యక్షులుగా నాగారం వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా బండారు మల్లయ్య, దేశమోని ఈశ్వరయ్య, కేతూరి నరసింహ, అంజనేయులు, సుదర్శన్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా భయ్యా గోపాల్, రామ్ కుమార్ గౌడ్, భాస్కర్ గౌడ్‌లతో పాటు మొత్తం 15 మంది భూ హక్కుల సాధన కమిటీగా ఏర్పడ్డారు.

మిర్చి పంటకు మద్దతు ధర చెల్లించాలి

• సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అంతటి కాశన్న



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

మిర్చి పంటకు మద్దతు ధర రూ.25 వేలు చెల్లించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అంతటి కాశన్న డిమాండ్ చేశారు. శనివారం తాడూరు మండలం గుంతకడూరు గ్రామంలో మిర్చి పంటను సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం పరిశీలించారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అంతటికాశన్న మాట్లాడుతూ మండలంలోని గుంత కోడూరు అల్లాపూర్, యాదిరెడ్డిపల్లి, మేడిపూరు వివిధ గ్రామాలలో విస్తారంగా మిర్చి పంట సాగు చేశారని మిర్చి పంట సాగు చేసిన సందర్భంలో అధిక వర్షాలు, వైరస్, తెగులు వలన పంటలు చాలా వరకు దెబ్బతిన్నాయని మిగిలిన పంటలు సైతం దిగుబడి తగ్గడంతో రైతులు తీవ్ర ఆందోళన గురవుతున్న సందర్భంలో మిర్చి క్వింటాలు రూ.25వేలకు పైగా అమ్మాల్సి ఉండగా పది నుంచి రూ.12వేలకు దళారులు కొనుగోలు చేస్తూ మిర్చి పండించిన రైతులను నిలువెత్తున ముంచుతున్నారని విమర్శించారు. ఎన్నికల సందర్భంలో మిర్చి పంటకు క్వింటాలకు రూ.25వేలకు పైగా మద్దతు ధర ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పాలకులు ప్రస్తుతం మిర్చి రైతుల సంగతి తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నా రని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కనీసం రూ.25 వేలకు అయినా మిర్చి పండించిన రైతులకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి శ్యాంసుందర్, అంతటి చేంద్రయ్య, అంతటి మన్యం, రాములు, కృష్ణ, చంద్రయ్య పాల్గొన్నారు.

10న ఉమామహేశ్వర దేవస్థానం హుండి లెక్కింపు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

శ్రీశైలం ఉత్తరం దూరంగా పేరుగాంచిన మండల పరిధిలోని ఉమామహేశ్వరం దేవస్థానంలో సోమవారం ఉదయం 10గంటలకు హుండీ లెక్కింపు ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావును శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కావున దేవస్థాన పాలక మండలి సభ్యులు, భక్తులు అందరూ స్వామివారి సేవలో పాల్గొనాలని కోరారు.

నిలిచిపోయిన మిషన్ భగీరథ తాగునీటి సరఫరా



నవతెలంగాణ- చారకొండ

చారకొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా నిలిచిపోయింది వేసవికాలం ప్రారంభం కావడంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందికి గురవుతున్నారు. గ్రామంలో ఉన్న చేతి పంపులు మరమ్మత్తులు చేయక నిరుపయోగంగా మారాయి. దీంతో మూగజీవాలకు కూడా నీటి కరువు ఏర్పడింది. ప్రజలకు నీటి అవసరం గుర్తించి గ్రామపంచాయతీ సిబ్బంది ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటి సరఫరా చేస్తున్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తి పట్టణంలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, నాయకులు గోరేటి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, జిల్లెల్ల రాములు, దామోదర్ గౌడ్, చిన్న రాంరెడ్డి, మబ్బు రామరాజు, రవీందర్, చిన్న బాలు, రమాకాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పడకండి వెంకటేష్, సురేష్ పాల్గొని చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు మొరగలి మల్లేష్ అకస్మాత్తుగా మరణించాడు. విషయాన్ని స్థానిక మాజీ సర్పంచ్ వన్నోజు సత్యం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు తెలుపగా ఆయన వెంటనే స్పందించి మృతుడు మల్లేష్ దశదిన కర్మలకు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేయమని పంపగా వన్నోజుల సత్యం మృతుని కుటుంబ సభ్యులకు శనివారం నగదును అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డెమోని శ్రీనివాసులు, వార్డు మెంబర్లు బొల్లె విష్ణు, పుట్ట బక్కయ్య, కొనమోని ఎల్లాస్వామి, బొల్లె వెంకటేష్, గ్రామ నాయకులు బొల్లె పెద్ద నిరంజన్, రవీందర్ రెడ్డి, పిల్లి వెంకటేష్, మొరగల్లి లక్ష్మయ్య, బొల్లె పెద్ద బాబు, పుట్ట ఆంజనేయులు, విద్య వెంకటయ్య, బొల్లె నాగరాజ్, తదితరులున్నారు.

నేటి నుంచి చౌడేశ్వరి దేవి ఉత్సవాలు

మహబూబ్‌నగర్ డెస్క్ : బిజినపల్లి మండలంలోని మంగనూర్లోని చౌడేశ్వరి దేవి ఆలయంలోని అమ్మవారి ఉత్సవాలను ఆదివారం ప్రారంభం చేయనున్నట్లు గ్రామ యాదవ సంఘం సభ్యులు శనివారం తెలిపారు. రెండు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఉత్సవాల్లో మొదటి రోజు అమ్మవారికి సమర్పించే నైవేద్యాల తయారీకి ఉపయోగించే పదార్థాలను గంపల ఉత్సవం ద్వారా ఆలయానికి ఊరేగింపుగా తీసుకోస్తారు. రెండవ రోజు భోనాలు, శకటోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు : మంత్రి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు సాధించిన విజయాలతో రాష్ట్రం గర్విస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మహిళా సాధికారత సాధనకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిం చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళా సంక్షేమంలో రాష్ట్రం దేశాని కే ఆదర్శంగా నిలుస్తున్నదని చెప్పారు. మహిళలను అభివృద్ధిపథంలో నడిపించేందుకు పలు పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా కొత్త పాలసీకి ప్రభుత్వం రూపకల్పన చేసిందని చెప్పారు. మహిళలకు సమాన అవకాశాలు ఉండాలనే ఉద్దేశంతో వారి ఆర్థిక ఎదుగులదకు దోహదపడే కార్యక్రమాలను చేపడుతోందని వెల్లడించారు.

మహిళల హక్కుల కోసం ఉద్యమించాలి

• ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కందికొండ గీత

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహిళల హక్కుల కోసం ఉద్యమించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కందికొండ గీత అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో ఐద్వా మహిళా సంఘం, కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కవిత, వెంకటమ్మ, శశికళ, అలివేల, భాగ్యమ్మ, బేగం, కృష్ణవేణి, వసంత, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో..

స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్టీయూ) నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ మహిళా ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఎం.పర్వత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యస్.మురళి, కొత్త శ్రీధర్ రావు, కన్వీనర్ మాధవి, కో-కన్వీనర్ వజ్రమ్మ, సరళ, సృజన, వేదవతి, స్వరూప, సరళ, మణి, ఇష్రత్ బేగం, యాదమ్మ, సుజాత, పద్మలతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం టీఎస్ యూటీఎఫ్ కార్యాలయం యూటీఎఫ్, సీఐటీయూ, ఐద్వా ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. యూటీఎఫ్ నాయకురాలు సుజాత అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథులుగా కల్వకుర్తి సీనియర్ జడ్జి శ్రీదేవి, జూనియర్ జడ్జి కావ్య హాజరై మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో సీఐటీయూ శ్రామిక మహిళ విభాగం నాయకురాలు అలివేల, రపిక, స్వప్న, ఐద్వా నాయకురాలు జి.గున్నమ్మ, పద్మ, యూటీఎఫ్ నాయకురాలు ప్రసన్న, సమీనా, అంజలి, బాలమని, పద్మ, జెన్నో ఏఈ ప్రగతి యూటీఎఫ్ -ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు చిన్నయ్య, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నెహ్రూ ప్రసాద్, శశికళ దేవి, వెంకటేశ్వర్లు, ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె.వెంకటేశ్వర్లు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.పరశురాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు, జన విజ్ఞాన వేదిక నాయకులు వెంకటయ్య, ప్రజా నాట్యమండలి కన్వీనర్ బి.జగన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా న్యాయమూర్తులను సన్మానం..

అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి కోర్టులో పనిచేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి ఏ.శ్రీదేవి జూనియర్ సివిల్ జెడ్జి జే.కావ్య న్యాయమూర్తులను కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే.వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం బార్ అసోసియేషన్ భవనంలో సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎస్.భాస్కర్ రెడ్డి, సీ.కృష్ణయ్య బి.అమరేందర్ ఏజీపి లక్ష్మణరాజు, నరేందర్ రెడ్డి, బి.మల్లేష్ ఏ.రామ్‌గోపాల్, ఎస్.మల్లేష్, శ్రీకాంత్, శ్రీను, శివకుమార్ న్యాయవాదులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో..

మహబూబ్‌నగర్ డెస్క్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కోడేరు మండల కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ, పి.రవి, కాకం వెంకట స్వామి, మహిళలు కాకం దీప, చెన్నమ్మ, వెంకటమ్మ ఉన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : పెంట్లవెల్లి మండల కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం మండల కార్యదర్శి డి.ఆదిలక్ష్మి, మహిళా సంఘం మండల ఉపాధ్యక్షురాలు నాగమణి, గోవిందమ్మ, ఖాదర్ బి, లక్ష్మి, చిట్టెమ్మ, రేణుక, సుగుణ, మమతా తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : తాడూరు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం గ్రామసభలలో నిర్వహించారు. అనంతరం మహిళలను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఐకెపి ఇంద్ర కాంతి పథకంలో వివిధ కార్యాలయాల్లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఏపీవో సిద్ధార్థ, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళలు పాల్గొన్నారు.

తెలకపల్లి : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో, మండలంలోని పరిసర గ్రామాలలో మహిళా ఉపాధ్యాయులను, అంగన్వాడీ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : నూతన ప్రపంచానికి పురుడు పోసింది మహిళేనని తన కవిత గానం ద్వారా మహిళ గురించి ఉపాధ్యాయుని సునీత ప్రతాప్ అద్భుతంగా వర్ణించారు. బిజినపల్లి మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం నిర్వహించిన సమావేశంలో మహిళ గొప్పతనాన్ని ప్రకృతితో పోల్చి రమణీయంగా వర్ణించి చెప్పింది. తన జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా సముద్రపు వలల వలె ఉచ్ఛ్వాసనిశ్వాసుల వలె ఆటుపోటులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతుందన్నారు. మహిళ అద్భుతం మహిళనేనని మరో జీవికి జన్మనిచ్చే గొప్ప అవకాశం ఆడదానికే దక్కిందని కవిత గానంతో మహిళ గొప్పదనం వివరించారు. సునితప్రతాప్ కవిత గానంను అభినందించి ఎంఈఓ రఘునందన్ మెమోటోను అందజేశారు. అభినందించిన వారిలో ప్రధానోపాధ్యాయులు రాజి రెడ్డి, తోటి ఉపాధ్యాయినులు వెంకటనరసమ్మ, కిరణ్మయి, అరుణకుమారి, శాంతమ్మ, స్నేహలత తదితరులు ఉన్నారు.



కల్వకుర్తి టౌన్‌లో..

పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో..

మండలంలోని పాలెం కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతులకు అవసరమైన సమాచారాన్ని సకాలంలో చేరవేయడంలో మహిళ శాస్త్రవేత్తలు, సిబ్బంది పాత్ర అభినందనీయమని కేవీకే కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని శనివారం పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో వివిధ క్రీడలు, ఆటలు, సాం స్కృతిక పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ రంగంలో మహిళల భాగస్వామ్యం గుర్తు చేస్తూ అన్ని రంగాల్లో మహిళలు ముందుడాలని ప్రోత్సహించారు.

తిమ్మాజిపేట : తిమ్మాజిపేట మండల కేంద్రంలో మద్యం గోదాంతో పాటు మండలం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఉద్యోగులను, మహిళలను తమ తోటి సిబ్బంది శాలువాళ్ళతో సన్మానించి కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీదేవి, ఏపిఎం బాలస్వామి, మద్యం గోదాం సూపర్వైజర్ విజయలక్ష్మి, ఎక్సైజ్ కానిస్టేబుల్ ప్రశాంతి పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని పెద్దకర్పాముల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా



తిమ్మాజిపేటలో..



తెలకపల్లిలో..

గ్రామపంచాయితీ మహిళ సిబ్బందికి, అంగన్వాడీ టీచర్స్, ఆశావర్కర్లను శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, మాజీ సర్పంచ్ పరమాల శ్రీనివాస్ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రెటరీ శేఖర్, గణేష్ తదితరులు వారిని శాలువాలు కప్పి సన్మానించారు.

చారకొండ : మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సీపీఐ నేత జిల్లా కార్యదర్శి శ్రీనివాసు గౌడ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురోగతి, స్వయం సమృద్ధి సాధించిన సమాజం అభివృద్ధి చెందుతుంది. స్ఫూర్తితో మహిళ హక్కుల సాధనకై స్త్రీ, పురుష సమానత్వం కోసం దోపిడీ, అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమిద్దాం. మహిళల స్వయం సాధికారిత దిశగా సమాజం పునరంకితం కావాలని కాంక్షిద్దమని శనివారం ప్రకటనలో తెలిపారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ఆవోప, వనిత, వాసవి, క్లాస్మేట్ క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మహిళా సిబ్బందికి చీరల పంపిణీ, ఉపాధి కోసం ముస్లిం అమ్మాయికి కుట్టు మిషన్, హార్ట్ సర్జరీ చేసుకున్న మహిళకు నగదును ముఖ్య అతిథి మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల రమ్య నాగరాజు అందజేశారు. కార్యక్రమంలో ఆవోప జిల్లా ఉపాధ్యక్షులు వాస రాఘవేందర్, ఆవోపా కొల్లాపూర్ అధ్యక్షులు ఎస్.ప్రేమ్ కుమార్, జర్నల్ సెక్రెటరీ అర్థం రవి, ఉపాధ్యక్షులు చందనం శ్రీనివాసులు, ప్రదీప్, రంగయ్య గుప్తా, ఆర్య వైశ్య పెద్దలు ఆకు తోట సుదర్శన్ శెట్టి, శేషయ్య, లక్ష్మణ స్వామి, రాజశేఖర్, వేణుగోపాల్, రాము, శ్రీకాంత్, రాంప్రసాద్, క్లాస్మేట్ క్లబ్ జోనల్ చైర్మన్ శ్రీదేవి, వనితా సభ్యులు రాధిక, కుసుమ, నిర్మల, శారద, హారిక పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లిలో..



కొల్లాపూర్‌లో..

దళిత శవానికి న్యాయం చేసేదెవరు..?

• రెండు గంటల పాటు ప్రధాన రహదారిపై ధర్నా
• న్యాయం చేస్తామని.. న్యాయం చేయని పెద్దలు
• మృతికి కారణమైన వారి ఇంటి ముందే శవాన్ని పెట్టిన బాధితులు
• అనాధలైన భార్య, ఇద్దరు చిన్నారులు



నవతెలంగాణ-ఊరుకొండ

మండల కేంద్రంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచా యతీ కార్మికుడు, ఓ దళితుడు అయినటువంటి గువ్వ చిన్న వెంకటయ్య(46) మృతి చెందిన విషయం విధితమే. ఊరు కొండ నుంచి ముచ్చర్లపల్లి వైపుకు వెళుతున్న చిన్న వెంకట య్యను పల్సర్ బైక్ పై వచ్చిన ముచ్చర్లపల్లి వడ్డే మల్లయ్య పెద్దల్లుడు రాజు, అతని సోదరుడు బైక్‌తో ఢీకొట్టడంతో అపస్మా రక స్థితికి చేరుకొని.. వైద్యం కోసం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దలు, ప్రజలు న్యాయం చేయాలంటూ కల్వకుర్తి - జడ్చర్ల ప్రధాన రహదారిపై ఊరుకొండ బస్టాండ్ ఆవరణలో బైఠాయించి రెండు గంటల పాటు ఎర్రటి ఎండలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. సంఘటన స్థలా నికి చేరుకున్న స్థానిక ఎస్సై కృష్ణదేవ, మృతికి కారణమైన వ్యక్తి తరపు పెద్దలు భావిత కుటుంబానికి న్యాయం చేస్తామని చెప్పి ధర్నా విరమించారు. న్యాయం చేస్తామని చెప్పిన మాట.. బూటక మని గ్రహించిన కుటుంబీకులు గ్రామస్తులు.. పోస్టుమార్టం నిర్వ హించిన శవాన్ని మృతికి కారణమైన ముచ్చర్లపల్లి వడ్డే మల్లయ్య పెద్దల్లుడు రాజు అత్తగారింటికి వచ్చి మృతి కారణమయ్యాడని.. ముచ్చర్లపల్లిలో వారి ఇంటి ముందు శవన్ని ఉంచి ధర్నాను కొనసాగించారు. సంఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్సై కృష్ణదేవ, సీఐ నాగార్జున మాట్లాడుతూ.. మీరు మీకు ఇష్టం వచ్చినట్లు చేసుకోండి.. చట్ట ప్రకారం మేము ఏం చేయాలో అదే చేస్తామని.. మాట్లాడినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. దళిత కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న చిన్న వెంకటయ్య రోడ్డు ప్రమాదంలో అర్ధాంతరంగా మృతి చెందడంతో భార్య పద్మ, ఇద్దరు చిన్నారులు అనాథలు అయ్యారు. భార్య పిల్లలు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి నిరుపేదలైన ఆ దళిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు, కుల సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. బాధిత కుటుంబానికి ఇప్పటివరకు న్యాయం జరగకపోవడం విద్యులంగా ఉందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.



ఇళ్ల స్థలాలు వెంటనే పంపిణీ చేయాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

మండలంలో ఇళ్ల స్థలాలు వెంటనే పంపిణీ చేయవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. పెంట్లవెల్లి మండల కేంద్రంలో సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశం డి.ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంట్లవెల్లి మండల కేంద్రంలో గత సంవత్సరం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సర్వే నెంబరు 22, 27లో గుడిసెలు వేసుకుని దాదాపు 40 రోజుల పాటు ఆందోళన పోరాటాలు నిర్వహించామని, ఆర్డీఓ కార్యాలయం దగ్గర పాదయాత్ర నిర్వహించి ఆర్డీఓకు వినతిపత్రం అందించామని, అలాగే మండల కేంద్రం ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశామని, పేదలందరూ ఇళ్లస్థలాలు కావాలని వ్యక్తిగత దరఖాస్తులు కూడా ఇచ్చామని నేటికి ఆ సమస్య పరిష్కారం కాలేదని కుటుంబాలు ఇళ్లస్థలాలు లేక కిరాయి ఇళ్లలో ఉంటూ చాలీచాలని వేతనాలతో పూట గడవని పరిస్థితిలో కిరాయి ఇళ్లలో ఉంటూ కిరాయిలు చెల్లిస్తూ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం 20ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన భూమిని నేటికీ ఇళ్లస్థలాలకు పంపిణీ చేయలేదని రికార్డు అయిన పేద ప్రజలు దుర్భరమైన జీవనం గడుపుతున్నారని, తక్షణమే ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలు నిర్వహిస్తామని, దానికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు హనుమంతు, తిమ్మ స్వామి, డి.రాజు, రాము, మధు, ఆదిలక్ష్మి, గోవిందమ్మ చిట్టెమ్మ పెంటయ్య తొండ లక్ష్మన్న లక్ష్మి, ఖాదర్ పాల్గొన్నారు.

నేడు యాపట్లకు మంత్రి జూపల్లి రాక

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని యాపట్ల గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసేందుకు ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం వస్తున్నట్లు స్థానిక మాజీ సర్పంచ్ రంగినేని రామేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యాపట్ల గ్రామంలో 33/11 కె.వి విద్యుత్ నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి, ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరు అయిన సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ప్రజాప్రతితులు, కాంగ్రెస్ నాయకులు, యువ జన కాంగ్రెస్ నాయకులు, అభిమానులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఐద్వా మహిళా సంఘం కమిటీ ఎన్నిక..

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కోడేరు మండల కేంద్రంలో శనివారం అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం ఐద్వా కోడేరు మండల కన్వీనింగ్ కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కోడేరు మండల కేంద్రానికి చెందిన కాకం దీప కన్వీనర్‌గా, కో-కన్వీనర్లుగా బి.సాయిలీల, వెంకటమ్మ, చెన్నమ్మ, ఒగ్గు పద్మ, కాకం పుష్పలతో పాటు 12 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ ముఖ్యఅతిథిగా హాజరై మహిళా హక్కులు, ప్రాధాన్యత అంశాలపై మాట్లాడారు.

స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 2009-2010లో పదో తరగతి చదువుకున్న బ్యాచ్‌కు చెందిన విద్యార్థిని రేష్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలిసిన పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు తమతో పాటు చదువుకున్న రేష్మ చనిపోవడం తెలుసుకొని రేష్మ తండ్రి అయిన మహమ్మద్ యూసుఫ్‌కు పూర్వ విద్యార్థులు రూ.25వేల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. తమతో పాటు చదువుకున్న విద్యార్థులు జ్ఞాపకంతో రేష్మ చనిపోవడం తెలుసుకొని ఆర్థిక సహాయం చేసినందుకు కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కేజీబీవీ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

• ఫౌండేషన్ సహకారంతో విద్యార్థినులకు ప్యాడ్స్ పంపిణీ

మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి :

మహిళలు ఎక్కడ పూజింప బడుతారో అక్కడ సమాజం బాగుపడుతోందని ఐక్యత ఫౌండేషన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో విద్యార్థులతో ముచ్చటించారు. మొదట బాలికలకు రెండు లక్షల విలువ చేసే యూస్‌బుల్ పాడ్స్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మల్టిపర్పస్ హెల్త్ వర్కర్స్‌లో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినిలు ఆయనతో మాట్లాడారు. ఈ కోర్సు చేసిన తర్వాత మాకు పై చదువులకు వెల్లడానికి ఆర్థిక స్థోమత లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఉపాధ్యాయులు సైతం కొంత మంది పిల్లలకు ఉచిత శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు చేయాలని కోరారు. దీంతో ఆయన స్పందిస్తూ.. పరీక్షలు ముగియగానే కోచింగ్ కేంద్రాలలో ఉచిత శిక్షణ గుర్తించి తెలుసుకొని నేను మీకు సహకరిస్తానని ఆయన బరోసా ఇచ్చారు. స్త్రీ ఎక్కడ గౌరవించబడుతుందో అక్కడ దేవతలను పూజించినట్లేనని మహిళలు కుటుంబాలకే కాదు, దేశానికి వెన్నెముక లాంటి వారని అభిప్రాయ పడ్డారు. సమాజాన్ని తీర్చిదిద్దడంలో, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో మహిళల పాత్ర ఎనలేనిదని ఆయన గుర్తు చేశారు. బలం, సహనం, శక్తిని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యావత్ దేశం కీర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. మహిళలు కుటుంబాలకే కాదు, ఎదుగుతున్న దేశానికి కూడా వెన్నెముక వంటి వారని అభివర్ణించారు, మహిళల గొప్పతనాన్ని గుర్తిద్దామని, వారికి మద్దతుగా నిలబడి, వారి కలలకు చేయూతనిద్దామని, వారికి నిజమైన గౌరవాన్ని అందిద్దామని పేర్కొన్నారు. ఇవాళ ఒక్కరోజే కాదు ప్రతి రోజూ కూడా మహిళలు గౌరవించుకుందామన్నారు. ముఖ్య అతిథులు కల్వకుర్తి సివిల్ కోర్టు సీనియర్ జడ్జి శ్రీదేవి, జూనియర్ జడ్జి కావ్య మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమానికి ఇంత పెద్ద ఎత్తున సహకరిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. మహిళను ఉద్దేశించి వారి విలువైన సందేశాన్ని పంచుకున్నారు. మానవత ఫౌండేషన్ చైర్మన్ రమ్య విద్యార్థినుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో వారికి ఎంతో విలువైన సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో కేజీబీవీ రమాదేవి, మానవతా ఫౌండేషన్ చైర్మన్ రమ్య, శరత్, మిత్ర ఫౌండేషన్ చంద్రకాంత్ రెడ్డి, శతిలయా కల్చరర్ అకాడమి చిత్తరంజన్ దాస్, ఫౌండేషన్ సభ్యులు సందీప్, జగన్, శ్రీకాంత్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

తెలకపల్లి : మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే చక్కటి వేషాధారణతో ఉపాధ్యాయులై తమ తోటి విద్యార్థులకు బోధనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అభినందన సభలో కేకే రెడ్డి పాఠశాల ప్రినిపాల్ కే.కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థి ఉపాధ్యా యులు ఒక్కరోజు పాఠశాల పరిపాలన, పాఠ్యాంశాల బోధన చాలా చక్కగా చేశారన్నారు. ఉత్తమంగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. విద్యార్థి జిల్లా కలెక్టర్‌గా హాసిని, ఆర్డెడిగా రింస, డీఈవోగా మేఘన, ఎంఈఓగా సి.వీరేష్, విద్యార్థి ప్రిన్సిపాల్స్‌గా ఫైజాన్, హంసిక, వైష్ణవి, విద్యార్థి ఉపాధ్యాయులు బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాషా, విష్ణువర్ధన్ గౌడ్, విష్ణు, విద్యార్థి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
ఆదివారం | మార్చి 09, 2025 | www.navatelangana.com

సోమ, గురువారాల్లో రెవెన్యూ మేళ

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ నారాయణపేట

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, రివిజన్ పిటిషన్స్ సహా ఇతర సమస్యల పరిష్కారానికి సోమ, గురువారాల్లో రెవెన్యూ మేళా నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ మేళా ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, ఇతర సమస్యలకు పరిష్కారం పొందవచ్చని చెప్పారు. ఈ మేళా ద్వారా ప్రజలు ఎవరైనా రివిజన్ పిటిషన్స్ ఉంటే కూడా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ప్రాపర్టీ పేరు మార్పు గాని, మ్యూటేషన్ సేవలు గాని, ఇంటి నంబర్ కేటాయింపు లేదా మార్పు వంటి మొదలైన సేవలు పొందవచ్చని విజ్ఞప్తి చేశారు. సోమ, గురువారాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మున్సిపాలిటీ కార్యాలయాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇందుకోసం మున్సిపల్ కమిషనర్లు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పోలీసు వాహనాలను కండిషన్‌లో ఉంచుకోవాలి : ఎస్పీ



నవతెలంగాణ-నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని పరేడ్ గ్రౌండ్లో జిల్లా పరిధిలోని పెట్రోల్ కార్, బ్లూ కోట్స్ వాహనాలను, ఎస్ హెచ్ ఓ పోలీసు వాహనాలను బుధవారం పరిశీలించారు. వాహనాల మెయింటెనెన్స్ గురించి అడిగి తెలుసుకొని, వాహనాలను ప్రతిరోజు శుభ్రపరస్తు కండిషన్ లో ఉంచుకోవాలని తెలిపారు. శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులకు వాహనాల ప్రాధాన్యత ఎంతో అవసరం ఉంటుందని పోలీస్ వాహనాలను ఏప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.శాంతి భద్రతలు పరిరక్షించడంలో బ్లూ కోట్స్ సిబ్బంది సేవలు ఎంతో కీలోకం అని డయల్ 100 వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలని సూచించారు.వాహనాలకు ఏలాంటి రిపేరు ఉన్న వెంటనే చేయించాలని ఎంటిఓ ఆఫీస్ సిబంధికి సూచించారు. ప్రతిరోజు వాహనాలను వాటర్ సర్వీసింగ్ చేస్తూ శుభ్రపరుస్తూ సమయానుకూలంగా ఆయిల్ సర్వీసింగ్ చేయించాలన్నారు.రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించే పెట్రోలింగ్ వాహనాలను నిరంతరం తిరిగేలా చూడాలని,వాటికి జిపిఎస్ కనెక్ట్ చేసి ప్రతిరోజు సమయానుకూలంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయా లేవా అని చెక్ చేయాలని సూచించారు. పోలీస్ వాహన డ్రైవర్లకు వర్క్ షాప్ నిర్వహిస్తూ డ్రైవింగ్ పై సైన్ బోర్డ్స్ పై, వాటి మెకనిజం పై అవగాహన కల్పించాలని డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు పాటించాలని, డ్యూటీ లో ఉన్న డ్రైవర్ నీట్ టర్నోట్ కలిగి ఉండాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్. లింగయ్య ఆర్ ఐ నరసింహ, ఎంటిఓ శివ శంకర్, ఎస్ఐలు పోలీసు వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

రాజకీయ సమానత్వంతోనే మహిళల విముక్తి సాధ్యం

-డీఎస్పీ నాయకులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

విశ్వ మానవాళి పుట్టుకలో ఆనాటి ప్రాచీన అనాగరిక సమాజం నుండి నేటి నాగరిక ఆధునిక సమాజం వరకు మహిళల పాత్ర చాలా ఉన్నతమైనదని జగమెరిగిన సత్యం. ఎందుకంటే స్త్రీలు లేకుండా పురుష సమాజాన్ని చూడలేము ఒక విధంగా ప్రకృతి సత్యం చెప్పాలంటే స్త్రీలు లేకుండా మానవ సమాజ మనుగడని ఊహించలేము.అయితే స్త్రీల గౌరవంగా మార్చి 8 న ప్రపంచ వ్యాప్తంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితి ఐతే మహిళా దినోత్సవం ఆవిర్భావం పట్ల కొంత చరిత్రలోకి వెళితే 1917లో రష్యా విప్లవంలో పాల్గొన్న మహిళలకు గౌరవంగా వ్లాదిమిన్ లెనిన్ మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రకటించాడు. అయితే 1975 లో ఐక్యరాజ్య సమితి మార్చి 8 ని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకోవడాన్ని గుర్తించడం గమనర్హం. ఇక నేటి ఆధునిక సమాజంలో మహిళా సాధికారత గురించి మాట్లాడుకోవాల్సి వస్తే ప్రాచీన కాలం నుండి నేటి ఆధునిక సమాజంలో కూడా లింగ అసమానత్వం అన్ని దేశాల్లో ఉంటున్నట్లుగా క్షుణ్ణంగా పరిశీలిస్తే నిరూపణ కాబడుతుంది. నేటి ఆధునిక సమాజంలో ప్రపంచ వ్యాప్తంగా స్వాతంత్ర పాలనతో కూడిన దాదాపు 195 దేశాలు ఉండగా అన్ని దేశాల్లో విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ ఇలా అనేక రంగాల్లో స్త్రీలకి పురుషులతో పాటు సమాన ప్రాతినిధ్యం లేకపోవడం నేటి ఆధునిక సమాజంలో కూడా స్త్రీల పట్ల చిన్నచూపు ఉంటూ అసమానతలు రూపాన్ని మార్చుకొని గుణాన్ని కోల్పోకుండా ఉన్నట్లు నిరూపణ కాబడుతుంది. మనుధర్మ శాస్త్రం స్త్రీలకి పురుషులతో పాటు సమానంగా స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర హక్కులు ఇవ్వలేదు తద్వారా స్త్రీలు అనేక సామాజిక అసమనాతలకి లోను అవుతూ పురుషుల చేతిలో కీలు బొమ్మగా ఉండేవారు. డా. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26 న అమలు తదనంతరమే పురుషులతో పాటు సమానంగా మహిళలకి స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్రం హక్కులు రావడం మూలంగా నేడు స్త్రీలు సమాజంలో గౌరవంతో కూడిన జీవితం గడుపుతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే మనుధర్మ శాస్త్రంతో మహిళలకి మనువు వేసిన సంకెళ్ళని భారత రాజ్యాంగం రూపంలో బద్దలు కొట్టి భారతీయ మహిళా సమాజానికి దేవుడు వలె, మహాపురుషుడిగా, మానవ రూపంలో అంబేద్కర్ వచ్చాడని భావించక తప్పదు..! నేడు భారతీయ మహిళలు పురుషులతో పాటు సమానంగా స్వేచ్ఛగా జీవిస్తూ విద్యనభ్యసిస్తూ ఉద్యోగాలు చేస్తూ పురుషులతో పాటు ఎంతో కొంత ఆధునిక సామాజిక గౌరవ జీవితం పొందుతున్నారంటే అందుకు ప్రధాన కారణం డా. అంబేద్కర్ భారత రాజ్యాంగంలో మహిళల కోసం కేటాయించిన ప్రత్యేక హక్కుల మూలంగా మాత్రమే నేడు భారతీయ మహిళలు తమ ఇష్టానుసారం జీవించగలుగుతున్నారు. అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా చైనా జపాన్ మొదలగు దేశాల్లో తమ దేశ మహిళలని ఇంటి దగ్గరే కూర్చోబెట్టి వారి చేత ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలు తయారు చేయిస్తూ రోజుకి దాదాపు 2000 నుండి 3000 రూపాయలు ప్రతి మహిళకి ఆదాయం వచ్చేలా పథకాలు ప్రవేశపెడుతున్నారు. రాష్ట్రంలో నిజామాబాద్ మెదక్ కరీంనగర్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో అణగారిన వర్గాల మహిళలు ఇంట్లో కూర్చొని బీడీలు తయారు చేస్తూ రోజుకి 200 రూపాయలు కూడా సంపాదించుకోలేని ఘోరమైన జీవితాన్ని గడుపుతున్నారంటే, 75 సంవత్సరాల స్వాతంత్ర, గణతంత్ర భారతంలో మహిళాల అభివృద్ధి కోసం, మహిళా సాధికారత కోసం విప్లవాత్మకమైన పథకాలు ప్రవేశపెట్టాల్సిన బాధ్యత నేటి ప్రభుత్వాలపై ఉన్నది. కాబట్టి ప్రభుత్వాలకి చిత్తశుద్ధి నిబద్ధత ఉంటే మహిళలని ఇంట్లో కూర్చోబెట్టి అత్యాధునికమైన ఎలక్ట్రానిక్ మరియు ప్లాస్టిక్ పరికరాలు తయారు చేయిస్తూ లక్షల కుటుంబానికి ఉపాధిని కల్పించవచ్చు, తద్వారా తలసరి ఆదాయాన్ని, రాష్ట్ర మరియు దేశ ఆదాయాన్ని పెంచవచ్చు ఆ దిశగా నేటి ప్రభుత్వలు పని చేయాల్సిన అవసరత ఉన్నది. ఆనాడు డా.అంబేద్కర్ మహిళలకు హిందూకోడ్ బిల్ ద్వారా సామాజిక రాజకీయ ఆర్థిక సమానత్వ వాటా కోసం పాటుపడితే నాటి కాంగ్రెస్ పార్టీలోని అగ్ర నాయకులు అంబేద్కర్ చెప్పిన మహిళా సమానత్వానికి ఒప్పుకోకపోవడం మూలంగా నాడు అంబేద్కర్ తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశాడు. కానీ నేడు కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకి 33శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని చట్టం చేసిన ఆ చట్టాన్ని కూడా 2026 డీలిమిటేషన్ ప్రక్రియ తదనంతరం అమలు చేస్తామన్నారు

టాలెంట్ టెస్ట్ టాపర్ కు సన్మానం

నవ తెలంగాణ మరికల్

నారాయణపేట జిల్లా కేంద్రంలో గత నెలలో నిర్వహించిన పూసల్పాడు టాలెంట్ టెస్టులో మండల టాపరుకు విద్యార్థి పూజితను శనివారం భారతి స్కూల్ ఆవరణ యందు మరికల్ ఎస్సై రాములు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై రాములు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్ట్ లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ కోట నాయక్, శ్రీ భారతి స్కూల్ కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, మరికల్ యువక మండలి అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాస్, సూర్య ప్రకాష్, ఆంజనేయులు, మాజీ యువజన మండలి అధ్యక్షులు వల్లి కిరణ్, జె మల్లయ్య, యువజన మండలి కార్యవర్గ సభ్యులు, పాల్గొని విద్యార్థి పూజితను పలువురు అభినందించారు.



ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నారాయణపేటలో..

నవతెలంగాణ -మక్తల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మక్తల్ నియోజకవర్గం ఆడబిడ్డలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మక్తల్ ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో మహిళా డాక్టర్లకు స్టాఫ్ నర్సులకు,శానిటేషన్ వర్కర్స్ కు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకుల ప్రసంగిస్తూ కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎంతోమంది కరోనా బాధితులను ప్రాణాలు కాపాడిన డాక్టర్లకు, నర్స్ లకు శానిటైజర్స్ వర్కర్స్ కు సన్మానించుకోవడం అదృష్టమన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ వినుతకి ధన్యవాదాలు తెలుపారు. పూర్వులు, మన పురాణాలలో మహిళను శక్తి స్వరూపునిగా వర్ణించారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సివిల్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

ధన్వాడ మండలం కొండాపూర్ గ్రామంలో గల పీఎం శ్రీ ట్రైబల్ వెల్ఫేర్ అప్ గ్రెడెడ్ పాఠశాల, జూనియర్ కళాశాలలో శుక్రవారం రాత్రి నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. పీఎం శ్రీ కింద మన జిల్లాలోని ట్రైబల్ వెల్ఫేర్ అప్ గ్రెడెడ్ పాఠశాల ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని కలెక్టర్ అన్నారు. విద్యార్థులందరికీ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అప్ గ్రెడెడ్ పాఠశాలల రీజినల్ కో ఆర్డినేటర్ కళ్యాణి, ఆ పాఠశాల ప్రిన్సిపల్ రాజారాం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ- మరికల్

మరికల్ మండల కేంద్రంలో శనివారం కే చంద్రకళ హరీష్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు వినతమ్మ పాల్గొన్నారు. చంద్రకళ హరీష్, వినుతమ్మ ,మాట్లాడుతూ మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం సంతోష వ్యక్తం చేశారు. మహిళలు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని మహిళా గ్రూపులో చేర్చుకోనీ, ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళల అనీరగలలో రాణించాలన్నారు. మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయ కేకు కట్ చేసి కార్యాలయ సిబ్బంది మహిళలకు శాలలతో సన్మానించారు. కార్యక్రమంలు పంచాయతీ సెక్రెటరీ



మరికల్‌లో...

శ్యాంసుందర్ రెడ్డి, మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, సీనియర్ మహిళ నాయకురాలు వినతమ్మ, కాంగ్రెస్ పార్టీ ఇండ్ల నిర్మాణ అధ్యక్షురాలు చంద్రకళ హరీష్, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వివిధ మహిళా సంఘాల మహిళలు, జి గోవర్ధన్, రామకృష్ణారెడ్డి, జె మల్లయ్య, పి రామకృష్ణ, పి రఘు, గొల్ల కృష్ణయ్య, జింగిడి రవి, సీమ గోపాల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య పాల్గొన్నారు.

దామరగిద్ద : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని , నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెంపర్ణికర్ రెడ్డి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు కేకు అందరికి పంచారు. కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ కే బాల్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్‌గా. జి కే వెంకటప్ప, జలిల్ బాయ్, ఖాజా, ఆనంద్ కార్యకర్తలు పాల్గోన్నారు.

మహిళలు తమ విధుల్లో గొప్పగా రాణిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలి

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ -నారాయణపేట

మహిళా పోలీసులు తమ విధి నిర్వహణలో గొప్పగా రాణిస్తూ ఇతర మహిళలకు ఆదర్శంగా నిలవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లాలో ఉన్న మహిళ పోలీసులు, డీపీఓ స్టాఫ్, ఆఫీస్ స్టాఫ్ తో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మహిళ పోలీసులచే కేక్ కట్ చేయించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలకు ఓర్పు, సహనం, పట్టుదల ఎక్కువ అని ప్రపంచానికి వెలుగు చూపేది మహిళ అని అన్నారు. పురుషులతో పోటీపడి ఉద్యోగ అవకాశాల్లో విధుల్లో వారితో సమానంగా మహిళలు పనిచేయడం గొప్ప విషయం అని తెలిపారు. శాంతి భద్రతల విషయంలో జిల్లా పోలీస్ శాఖలో పలు విభాగాల్లో మహిళా పోలీస్ అధికారులు సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఎక్కడైనా ఇంట్లో మహిళ బాగా చదివితే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని తెలిపారు. ప్రస్తుతం మహిళలు ఇంట్లో పని చేస్తూ కూడా తమ విధి నిర్వహణలో రాణిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఎస్పీ మహిళా పోలీసులకు విధి నిర్వహణలో ఉన్నప్పుడు గాని పోలీస్ స్టేషన్లో గాని పని చేసే చోట ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా పరిధిలో మహిళా ఉద్యోగులకు ప్రత్యేకంగా ఇంటర్నల్ కంప్లైంట్ సెల్ ఉందని అందులో కంప్లైంట్ చేయవచ్చని మహిళా పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్.లింగయ్య ఆర్ ఐ నరసింహ, మహిళ ఎస్సైలు స్వాతి, సునిత, రేవతి, గాయత్రి, మహిళ పోలీసులు పాల్గొన్నారు.

మహిళలపై అత్యాచారాలకూ వ్యతిరేకంగా పోరాడుదాం

పీఓడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి

నవతెలంగాణ-నారాయణపేట

మహిళలపై జరుగుతున్న దాడులకూ, పరువు హత్యలకూ,అత్యాచారాలకూ వ్యతిరేకంగా పోరాడుదాం అని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు.మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి



దామరగిద్దలో...

శనివారం కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ మీదగా మున్సిపల్ పార్కు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా పోరాట దినం ఆవిర్భవించి నేటికి 114 సంవత్సరాలైందని అన్నారు. పని గంటల తగ్గింపు కోసం, పని స్థలాల్లో కనీస వసతుల కోసం, మెరుగైన వేతనాలు కావాలని, ఓటు హక్కు కోసం 1850 దశకం తర్వాత కాలంలో మహిళలు పోరుబాట పట్టారు. దీనిలో భాగంగా న్యూయార్క్ నగరంలో కుట్టు పనిచేసే వేలాది మంది మహిళలు ఉద్యమించారు. కానీ ఈ ఉద్యమాన్ని యాజమాన్యాలూ, నాటి పాలకులు నిరంకుశంగా అణచి వేశారు. నాడు ఎంతో మంది మహిళలు వీరమరణం పొందారు. మహిళలు తమ రక్తాన్ని చిందించి హక్కులు సాధించుకున్న రోజును అంతర్జాతీయ మహిళా పోరాట దినంగా జరపాలని జర్మన్ కమ్యూనిస్టు పార్టీ నాయకురాలు క్లారాజట్కిన్ 1910 సంవత్సరంలో కోపెన్ హెగన్లో జరిగిన రెండవ ఇంటర్నేషనల్ మహాసభలో ప్రతిపాదించగా ఆమోదించారు. నాటి నుండి నేటి వరకు మహిళలపై జరుగుతున్న అణచివేత, వివక్షకూ, అసమానత్వానికి వ్యతిరేకంగా తమ హక్కుల కోసం పోరాడుతూనే వున్నారు.అయినప్పటికీ నేటి సమాజంలో మహిళలపై దాడులు రోజు రోజుకు పెరుగుతున్నాయేకానీ తగ్గలేదు. హత్యలూ, అత్యాచారాలు నిత్యకృత్యమయ్యాయి. అయిదు సంవత్సరాల పసిపాపల నుండి పండు ముసలి వరకు ఎవరికీ రక్షణ లేదు. మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులూ, చట్టాలు నామమాత్రంగా వున్నాయి.పశ్చిమ బెంగాల్ ఆర్జికార్ హాస్పిటల్లో జూనియర్ డాక్టర్ అభయ హత్య, .బిల్కిస్బానో ఘటనకు బాధ్యులైన దోషులను బీజేపీ వారు సత్కరించిన వీరి నైజం మతతత్వ భావజాలానికి నిదర్శనం.ఈ నేపథ్యంలోనే దేశంలో, రాష్ట్రంలో పరువు హత్యలు జరుగుతున్నాయి. ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్న మహిళా కానిస్టేబుల్ను తమ్ముడే హత్య చేశాడు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో గత మూడు సంవత్సరాల నుండి పరువు హత్యలు జరుగుతున్నాయి. పిల్లల మర్రిలో దళిత యువకుడిని పెళ్ళాడిందని ద్వేషంతో ఆ యువకుడిని అతి దారుణంగా చంపారు. ప్రకాశం జిల్లా కొత్తపాలెంకు చెందిన వైష్ణవి తక్కువ కులానికి చెందినవాణ్ణి ప్రేమించిందని కన్న కూతురునే పీక పిసికి చంపిన కసాయి తండ్రి.మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో బాలికలపై అత్యాచారం చేసి హత్య చేశారు. దైవ దర్శనానికి వెళ్ళిన దంపతులు సేదతీరుతుండగా భర్త ఎదుటనే భార్యపై అఘాయిత్యం చేసిన దారుణ ఘటన ఖమ్మం కు చెందిన ఒక యువతీ ప్రేమ నిరాకరించిందని యాసిడ్ దాడి, కట్నం తేలేదని కోడలికి హెచ్ఐవి అంటే ఇచ్చిన అత్తమామల దుర్మార్గం.ఇన్ని ఘోరాలకూ,నేరాలకూ బలవుతున్న మృత్యు ఘోషలూ, కాలుతున్న కమురు వాసనలు అరణ్యరోదనలుగానే మిగులుతున్నాయన్నారు. వికసిత్ భారత్ అంటే, దేశం అభివృద్ధితో పరుగులు పెట్టటమంటే, బేటీ బచావో - పడావో అంటే ఇదేనా?అధికారంలో వున్న బీజేపీ ప్రభుత్వం మనకు శాస్త్రీయ విజ్ఞానం అందించటానికి బదులుగా మనువాద భావజాలాన్ని, మతోన్మాదాన్ని విస్తరింపజేస్తూ, ప్రజల్లో విషబీజాలు నాటుతున్నదన్నారు. దీని వలన మహిళలపై దాడులూ, పరువు హత్యలూ ఏటేటా పెరుగుతున్నాయని, నేర పరిశోధనా శాఖ ఇతర సర్వేలు వెల్లడించాయన్నారు.నిర్భయ ఘటన, తదితర సందర్భాల్లో చట్టాలను కఠినతరం చేశామని చెబుతున్నప్పటికీ, ఆర్థిక బలం, అంగబలంతో నేరస్థులు చట్టం నుండి తప్పించుకుంటున్నారు. ఎందుకంటే మహిళా రైజర్లపై లైంగిక దాడికి పాల్పడిన బ్రిజ్ భూషణ్సింగ్ను తప్పించే యత్నం. ఉన్నావ్, ఖతార్, బిల్కిస్ బానో మణిపూర్ నిందితులను మతం రంగు పులిమి మద్దతివ్వటమే నిలువెత్తు నిదర్శనం.అంతేకాదు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించే 151 మంది ఎమ్మెల్యేలు, ఎంపీలపై మహిళలను వేధింపులకు గురిచేసిన స్వతంత్ర భారతం మనది. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యు) జిల్లా సహాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి, జిల్లా నాయకులు సరళ, లక్ష్మి , సునీత, లక్ష్మి , అరుణ, అనిత, రాధిక,చంద్రకళ , మహిళలు పాల్గొన్నారు.



నారాయణపేటలో...

ఒంటిపూట పాఠశాల సమయంలో

పిల్లలు జాగ్రత్తలు

- 15 నుంచి ఒంటి పూట పాఠశాలలు ప్రారంభం ?
- వడదెబ్బతో. .ప్రమాదం ..
- పిల్లలకు ద్విచక్ర వాహనం వెనుక ..
- ఈత సమయంలో జాగ్రత్తలు పాటించాలి

వేసవికాలం వచ్చిందంటే అందులో ఒంటి పుట పాఠశాల ఉంటే పిల్లల్లో చెప్పలేని ఉత్సవం కనిపిస్తుంది. వేసవికాలంలో సరదాగా గడిపేందుకు పిల్లలు యువకులు ఉత్సాహం చూపిస్తారు. వేసవికాలం వస్తే చాలు గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు బావులు చెరువులు, కాలువల లో ఈత కొడుతూ ఎండ వేడిమి నుంచి ఉప సమయం పొందుతారు. ఈత సమయంలో ఏ మాత్రం ఆ జాగ్రత్తగా ఉన్న ప్రమాదాలు పొంచి ఉంటాయని తల్లిదండ్రులు గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది.

నవతెలంగాణ-ఊట్కూర్

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15 నుంచి ఒంటి పూట పాఠశాలలు ప్రారంభం చేయాలని ఆదేశాలు జారీ చేసింది ఈ నేపథ్యంలో చిన్నారుల సంరక్షణలు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని మండలంలోని పలువురు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు వేసవికాలంలో ఎండలు ఎక్కువ ఉండడం రాబోయే రోజుల్లో మరోపక్క ఒంటిపూట పాఠశాలలు ఉండడంతో పిల్లలు అత్యవసర సమయం ఉంటేనే బయటికి వెళ్లాల్సిన అవసరం ఉందని ఎండ పూట బయటికి వెళ్లకూడదని వైద్యులు సూచిస్తున్నారు చిన్నపిల్లలకు పాఠశాల నుంచి ఇంటికి తీసుకు వచ్చే సమయంలో గొడుగు వాడాలని సూచిస్తున్నారు ప్రయాణ సమయంలో ద్విచక్ర వాహనంపై పిల్లలు మధ్యాహ్నం పూట ముందు భాగంలో కూర్చో పెట్టుకుంటే వడగాలులు నేరుగా తగిలి వడదెబ్బ తగి లే ప్రమాదం ఉందని పిల్లలకు ద్విచక్ర వాహనం వెనుక . మధ్య .భాగంలో కూర్చోబెట్టుకోవాలని సూచిస్తున్నారు. పిల్లలు తప్పనిసరి పరిస్థితుల్లో బయటికి వెళ్లాల్సి వస్తే టోపీ (క్యాప్) పెట్టుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అలాగే పెద్దలు తల ముఖ భాగం పూర్తిగా కప్పి ఉంచేలా వస్త్రం కట్టుకుంటే బాగుంటుందని అభిప్రాయుక్తమౌతుంది.

పిల్లలకు విజ్ఞానానికి పంచె అంశాలను దృష్టి సారించేలా చూడాలి..

ఇంట్లో ఖాళీగా ఉంటే పిల్లలు బోరుగా ఫీల్ అయ్యే అవకాశం ఉంటుందని వారికి కొత్త ఆటలు గాని విజ్ఞానానికి పంచే అంశాలను దృష్టి సారించేలా కుటుంబ సభ్యులు చూడవలసిన అవసరం ఎంతైనా ఉంటుంది తల్లిదండ్రులు తమ పిల్లలతో ఎక్కువ సమయం గడిపేందుకు ప్రయత్నించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. ఒంటి పూట పాఠశాల కారణంగా బయటికి వెళ్లే పిల్లలు మధ్యాహ్నం ఖాళీగా ఉండటం ఇష్టం లేక వీలైనంత వరకు తోటి స్నేహితులతో సరదాగా కాలం గడపాలని చూస్తారు. పిల్లలకు వేసవిలో (ఎండాతో) కలిగే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఒంటిపూట పాఠశాలలు నిర్వహించిందని పిల్లలకు గమనించే విధంగా అవగాహన కల్పించవలసిన అవసరం కుటుంబ సభ్యులకు ఉంటుంది అలాగే పాఠశాలలో ఇచ్చిన హెూమవర్క్ మధ్యాహ్నం చేసుకునేలా విద్యార్థులకు ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉంటుంది ఒంటి పూట పాఠశాలలు ఉండడంతో పిల్లలు రాత్రి వేళలో త్వరగా పడుకుంటే ఉదయం త్వరగా నిద్ర లేవటం పై దృష్టి పెట్టవలసిన అవసరం కుటుంబ సభ్యులపై ఉంటుందని పలువురు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ -గద్వాల
ఆదివారం మార్చి 09, 2025 www.navatelangana.com

ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-గట్టు

భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం గట్టు మండలం పరిధిలోని ఆలూరు గ్రామంలో ఫౌండేషన్ భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, ఈ క్యాంపులో కర్నూలు నుండి వచ్చినా ,జనరల్ డాక్టర్లు బీపీ/ షుగర్ ఉచితంగా వైద్య పరీక్షలు, మందుల పంపిణీ పంపిణీ చేశారు. దాంతోపాటు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 పైగా వైద్య పరీక్షలు చేశారు కార్యక్రమంలోని భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ డాక్టర్ నరసింహులు , ఈ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి , లాబ్ టెక్నీషియన్ యశోద , ఫార్మాసిస్ట్ అరుణ, ఆపరేటర్ రాము పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి

- సాయుధ దళ పోలీస్ సిబ్బందితో దర్బార్
- జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు అన్నారు. జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ స్పెషల్ పార్టీ, సెక్షన్, ఎస్కార్ట్, దీణ టీమ్స్,డాగ్ స్క్వాడ్,సాయుధ సిబ్బందితో (దర్బార్) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ దళ పోలీస్ పాత్ర కీలకం అని, జిల్లాలో సాయుధ దళ పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు సంతృప్తి కరంగా ఉన్నాయన్నారు. సిబ్బంది విధులను చక్కగా నిర్వహించడంతో పాటు ఆరోగ్యం,కుటుంబ సభ్యుల సంక్షేమం పై కూడా దృష్టి పెట్టాలన్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని ఇందుకోసం నిత్యం వ్యాయామం, యోగచేయడం అలవర్చుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. పోలీసులు వృత్తి నిర్వహణలో నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చొరవ తీసుకుంటామని తెలిపారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. సిబ్బందికి విధులలో ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకొని వారిపై ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించేలా అధికారులకు ఎస్పి పలు ఆదేశాలు జారీ చేశారు. చిత్తశుద్ధితో విధులు నిర్వహించి ప్రజలలో పోలీస్ శాఖకు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా కృషి చెయ్యాలని సూచించారు. కార్యక్రమంలో సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు, ఆర్ఐ వెంకటేష్, సాయుధ దళ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ (సీబీఎస్ఈ) స్కూల్‌ను సందర్శన



నవతెలంగాణ-ఇటిక్యాల

జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ (సీబీఎస్ఈ) స్కూల్‌ను సందర్శించిన జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గనీ మొదటగా పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ రెడ్డి ప్రిన్సిపల్ నందినీ కేని శాలువా బొకేతో స్వాగతం పలికారు.జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మొదటగా మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా అధ్యాపక బృందానికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాల క్రితం ఏ ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్తుల్లో పురుషులు మాత్రమే అధికంగా ఉండే వాళ్ళు కానీ ఈనాడు అన్ని రంగాల్లో మహిళలే ముందున్నారు అనడంలో ఎలాంటి అతిశయోక్తి కాదని అన్నారు. ఈ విధంగా మహిళా ఉపాధ్యాయురాలను చూస్తూ ఉంటే చాలా ఆనందం అనిపిస్తోంది మీరు వేసే అడుగు మీరు చూపే దారి విద్యార్థులకు సూచన విధంగా ఉంటుందని ఎట్టి పరిస్థితుల్లో కూడా వృధా కాదని నేను భావిస్తున్నాను అని అన్నారు. మరియొకసారి మహిళ సోదరీమణులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ నందిని కేని పాఠశాల మహిళ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితులకు రూ.1,05,558 రిఫండ్ ఆర్డర్ కాపీలు అందజేత

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సైబర్ క్రైమ్ కు గురై రూ.1,36,585 డబ్బులు పోగొట్టుకున్న (ఐజ పోలీస్ స్టేషన్ పరిధిలో -3, ధరూర్ -2, శాంతినగర్ -1, రాజోలి -1, అలంపూర్ -1, మల్దకల్ -1,గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో - 1 గురు) బాధితులకు జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ పి సత్తయ్య, ఇనస్పెక్టర్ రాజు, రిఫండ్ ఆర్డర్ కాపీలను అందజేసారు. సైబర్ నేరాలకు గురైన బాధితులు వెంటనే 1930 కు లేదా సంబంధిత లోకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యడం ద్వారా ఆయా పోలీస్ స్టేషన్ లలో ఉన్నా సైబర్ వారియర్స్, జిల్లా సైబర్ క్రైమ్ బ్యూరో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాదితుల డబ్బును సంబంధిత బ్యాంక్ అకౌంట్ లలో అమౌంట్ ను ఫ్రీజ్ చేసి శనివారం గద్వాల జిల్లా డిఎల్ఎస్ఏ కోర్టు ద్వారా రూ.1,05,558 లకు సంబంధించిన రిఫండ్ ఆర్డర్స్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా సైబర్ నేరాల గురైతే వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో 24 గంటల లోపు పిర్యాదు చేస్తే పోగొట్టుకున్న అమౌంట్ తిరిగి పొందేందుకు కృషి చెయ్యడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్, మల్దకల్ ఎస్సై నందికర్, ఐజ ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.



రిసెప్షన్ వేడుకకు బీఆర్ఎస్ నాయకుల హాజరు

నవతెలంగాణ-గట్టు



మండల పరిధిలోని గ్రామంలో ఆరగిద్ద గ్రామంలో ఆశన్న గాళ్ళ రంగస్వామి కుమార్తె విద్య వెడ్స్ నవీన్ కుమార్ ల రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను, అక్షింతలు వేసి, ఆశీర్వదించిన. జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులుబాసు హనుమంతు నాయుడు ఆయనతోపాటు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమానత్వ సాధనే ఉమెన్స్ డే లక్ష్యం

- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- కేవీపీఎస్,తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ నాయకులు
- ఎల్.టి.ఐ మైండ్ ట్రీ ఫౌండేషన్ సభ్యులు
- సేవా ట్రస్టు కోశాధికారి ఏమెలమ్మా
- యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్

నవతెలంగాణ-గట్టు

తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం గట్టు మండలం పరిధిలోని మాచర్ల గ్రామం ఎస్సీ కమ్యూనిటీ హాల్ నందు జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి లావణ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం గ్రామంలోని నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మహిళ ఉద్యమం పోరాటం తోనే మహిళా దినోత్సవం ఏర్పడింది ఎక్కడ స్త్రీలు పూజింపబడతారు ఆ దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు.ఈ సమాజంలో నెలకొన్నది ఒకే ఒక కారణం మహిళ ధైర్యంగా ఉండి పురుషులను ఎదిరించితే తప్ప మహిళలకు తగు న్యాయం జరగదు అందుకు మహిళలు ఇక్కడి నుంచి మహిళల పైన దాడులు చేసిన సమస్యలపై నడుం బిగించి ప్రభుత్వాలపైన పోరాటాలు చేయడానికి ఏకం కావాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం లీడర్ మహేశ్వరి నరసమ్మ ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ వ్యవసాయ అనుబంధ రంగాలలో కూలి పని చేస్తున్న మహిళ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

గట్టు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గట్టు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నందు ఏఎన్ఎం సీనియర్ నర్స్‌లకు కేవీపీఎస్ కుల వ్యతిరేక పోరాట సంఘం తరపున శాలువాలతో సత్కారం చేసి కేక్ కట్ చేయించారు. అదేవిధంగా నూతన బిడ్డలకు జన్మనిచ్చిన మహిళలకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కార్యదర్శి కర్రెప్ప మాట్లాడుతూ 1907 సంవత్సరంలో జర్మనీలోనే క్లారి శాంతిన్ అనే మహిళ 110 దేశాలలో మహిళా కార్మికులను కనుగొని వాళ్ళు చేస్తున్న పనికి సమాన కూలి సమానత్వం పురుషులతోపాటు స్త్రీని సమానంగా చూడాలని గౌరవించాలన్నారు. సమాన పనికి సమాన కూలి వేతనం ఇవ్వాలని పురుషులతోపాటు స్త్రీలను కూడా గౌరవించాలని అనేక మహిళలను సంఘముగా ఏర్పాటు చేసి 1910 సంవత్సరంలో మార్చి 8వ తారీఖున అంతర్జాతీయ మహిళల దినోత్సవం డిక్లరేషన్ చేశారు. మన భారతదేశంలో మహిళలకు గౌరవం లేకుండా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ చిన్నచూపు చూస్తున్న కేంద్ర ప్రభుత్వం దీనికి బాధ్యత వహించి మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించే విధంగా చట్టం ముందు అందరూ సమానులే అన్న అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని సమానాన్ని స్త్రీలను గౌరవిస్తూ చట్టానికి గౌరవించాలన్నారు. బిజెపి ప్రభుత్వం వాళ్ల జైలు నుండి బయటకు వస్తున్నప్పుడు కాషాయపు జెండాలు పట్టుకొని జై శ్రీరామ్ అంటూ నినాదాలు ఇస్తూ ఇటు దేవున్ని కించపరుస్తూ అటు మహిళలను ఆ గౌరవిస్తూ మన దేశంలో కూలి కోరలుగా అనేక మందిని తయారు చేసింది బిజెపి ప్రభుత్వం దీనికి నిలువెత్తు సాక్ష్యం మణిపూర్ లో జరిగిన సంఘటన నడివీధులలో ఇద్దరు స్త్రీలను నగ్నంగా ఊరేగిస్తూ అనేక మహిళలను హత్యలు చేసి అత్యాచారాలు చేసి మహిళలను నానా హింసలు పెడుతుంటే అక్కడ ఉన్న పోలీస్ యంత్రాంగంగానే బిజెపి నాయకులు కానీ చీమకుట్టినట్టు కూడా కాలేదు అలాంటి వ్యవహారంలో మన దేశంలో ఢిల్లీ నడిబొడ్డున బిజెపి నాయకులు కాలరు ఎగరవేస్తూ మహిళలను ఆ గౌరవిస్తూ దేశాన్ని వేలుతున్నారు అని వాపోయారు.ఇట్టి కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు గట్టు మారెన్న మండల అధ్యక్షులు ఎం ఆంజనేయులు ఆనందం జీపు మారెప్ప పి నర్సింలు కాశమన్న భాస్కర్ తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు

గట్టు : మండల పరిధిలోని బల్గెర గ్రామంలో ఎల్.టి.ఐ మైండ్ ట్రీ ఫౌండేషన్ భవిష్య భారత్ అద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి సి.డి.పి.ఓ హేమలత మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళల హక్కులను గుర్తించడం ,వారి సామాజిక ,ఆర్థిక ,సాంస్కృతిక ,విజయాలను ,గౌరవించడమే ,దీని లక్ష్యం అని అన్నారు. ఎల్.టి.ఐ మైండ్ ట్రీ ఫౌండేషన్ భవిష్య భారత్ సేవలను కొనియాడారు .ఈ కార్యక్రమలో భాగంగా గర్భవతులకు ,బాలింతలకు పోషకాహార లోపం ఉన్న పిల్లలకు న్యూట్రిషన్ కిట్స్ అందించారు. అలాగే ఆశ వర్కర్లు , ఏ.ఎన్.యం లు న్యూట్రిషన్ కిట్స్ , మహిళా సాధికారిత గురించి పాటలు పాడటం అదేవిధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవన్ని పురష్కరించుకొని ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళామణులందరికి ఎల్.టి.ఐ మైండ్ ట్రీ ఫౌండేషన్ భవిష్య భారత్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువుతో



గట్టులో..

సన్మానించారు ఈ కార్యక్రమంలో డి.పి.యం ఆనంద్ , లైవ్లీహుడ్ ఆఫీసర్లు వెంకటేశ్వరులు , హరి కృష్ణ ,బల్గెరా పంచాయత్ సెక్రటరీ సురేష్ గ్రామ యువ నాయకులు గోపాల్ నాయుడు ,రామకృష్ణ నాయుడు ,వెటర్నరీ డాక్టర్స్ ప్రియాంక ,వరలక్ష్మి ,సిఓలు ప్రతాప్ హలీమ్,వాల్మీకి ,పరమేష్, లక్ష్మన్న ,ఏ.ఎన్.యం లు,ఆశ వర్కర్స్ , ఎం.ల్.ఎచ్ .పి లు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఇటిక్యాల : జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండలం లో ఈ రోజు శనివారం10 వ బెటాలియన్ లో కమాండెంట్ శ్రీఎస్.వి సాంబయ్య ఆధ్వర్యంలో మహిళలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు తదుపరి మహిళల చేత కేక్ కట్ చేయించడం జరిగింది.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు క్రీడలు నిర్వహించడం జరిగింది వారిలో విజేతలైన మహిళలకు కమాండెంట్ మరియు అడిషనల్ కమాండెంట్ శ్రీ ఎం జయరాజు బహుమతులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ శ్రీఎస్‌వి సాంబయ్య మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడడం జరిగింది మొదటగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అంతరిక్ష యానంలో విశేషమైన సేవను అందిస్తున్న శ్రీ సునీత విలియంనీ గుర్తు చేసుకోవడం జరిగింది. ఈరోజు మన దేశ రాష్ట్రపతిగా శ్రీమతి ద్రౌపతి ముర్ము ఒక మహిళ మరియు కిరణ్ బేడీ , పీవీ సింధు , సరోజినీ నాయుడు వీరందరూ ఎన్నో రంగాల్లో ముందుండి మహిళలందరికీ స్పూర్తిదాయకంగా నిలిచారు. మీరు కూడా ప్రతి రంగంలోనూ ముందుకు పోవాలని ఇది కేవలం చదువుతూనే సాధ్యమవుతుందని అందుకే ప్రతి ఒక్కరూ చదువును అభ్యసించి ఎన్నెన్నో విజయాలు అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీ నరేందర్ రెడ్డి , శ్రీ శ్రీనివాస్ రావు , శ్రీ పాణి , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు , రాజారావు , శ్రీధర్ , రాజేష్ పాల్గొన్నారు

అలంపూర్ : మహిళ సమానత్వ సాధన అంతర్జాతీయ మహిళా దినోత్సవ లక్ష్యమని సమసమాజ సేవా ట్రస్టు సభ్యులు అన్నారు. శనివారం అలంపూర్ హరిజనవాడ పాఠశాలలో సమసమాజ సేవా ట్రస్టు కోశాధికారి ఏమెలమ్మా అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజ సేవకు అంకితమై వివిధ రంగాలలో పనిచేస్తున్న పదిమంది మహిళలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే సత్కారాలు సన్మానాలకే పాలకులు పరిమితం చేశారని, ఆనాటి పోరాట స్ఫూర్తి మహిళలలో రాకుండా కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. మహిళ సమానత్వం కోసం సాగిన పోరాటమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని 1910 మార్చి 8న జర్మనీ దేశానికి చెందిన వీరనారి క్లారా జెట్కిన్ నాయకత్వన 130 దేశాల నుండి 15 వేల మంది మహిళలను న్యూయార్క్ లో సమావేశపరిచారని, నాటినుండి నేటి వరకు మహిళా హక్కుల సాధన కొరకు దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్న మహిళ సమస్యలు పరిష్కారం చేయడంలో పాలకులు చొరవ చూపడం లేదని అన్నారు. పారిశ్రామిక విప్లవంలో కంపెనీలు, కారా?నాలు పరిశ్రమల్లో, మహిళా కార్మికులతో వెట్టి చాకిరి చేయించారని అన్నారు. మహిళలకు ఓటు హక్కు కల్పించాలని, పనిగంటలు తగ్గించాలని, పని ప్రదేశంలో భద్రత ఉండాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మహిళల ప్రత్యేక సమస్యలను గుర్తించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రపంచవ్యాప్తంగా మహిళలు పోరాటం చేశారని అన్నారు. మహిళల పోరాటాన్ని గుర్తించి ఆనాటి రష్యా, చైనా ప్రభుత్వాలు మహిళల సమస్యలు పరిష్కారం చేశారని గుర్తు చేశారు. 1975 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి మహిళా పోరాటాలను గుర్తించి 1975 మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంను అధికారికంగా ప్రకటించిందని తెలిపారు. నేటి సమాజంలో మహిళలపై హత్యలు అత్యాచారాలు లైంగిక దాడులు 250 శాతం పెరిగాయని, మహిళలకు చట్టసభలలో 33 శాతం



ధరూర్‌లో..

రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఆనాటి పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ప్రజానాట్యమండలి కళాకారులు పాడిన పాటలు మహిళలను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హరిజనవాడ పాఠశాల ప్రధానోపాధ్యా యులు అమరేందర్ రెడ్డి, సమ సమాజ సేవా ట్రస్టు ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి ఈమెలమ్మ, సభ్యులు వెంకటరామయ్య శెట్టి, రమేష్, మద్దిలేటి, రాజు, నరసింహ, సయ్యద్ బేగం, మాబు సాబ్, ఆశన్న, భరత్, జయన్న, భారతి, రూపప్రియ, మాధవి, లక్ష్మీకాంతమ్మ, విజయమ్మ, పద్మ, రంగామునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ నందు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్ యూత్ కాంగ్రెస్ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు..ముఖ్య అతిథులుగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగ శిరోమణి,టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్ హాజరై పట్టణ మున్సిపల్ పారిశుధ్య మహిళా కార్మికులు, మహిళా కాంగ్రెస్ నాయకులతో కలిసి శ్రీమతి ఇందిరాగాంధీ విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సన్మాన వేదికపై అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి,కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు..నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్న మున్సిపల్ పారిశుధ్య మహిళా కార్మికులను ఘనంగా సత్కరించి చీరాల పంపిణీ చేసి వారి సేవలను సరితమ్మ కొనియాడారు...ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తారని,ఆత్మగౌరవంతో హక్కుల కోసం పోరాడుతూ ముందుకు సాగాలని, మహిళలు అన్ని రంగాల్లో పురుష లతో సమానంగా రాణిస్తున్నప్పటికీ ఇంకా వివక్షకు గురి అవుతూనే ఉన్నారని సరితమ్మ తెలిపారు. మహిళలు మరింత శక్తి వంచన లేకుండా కృషి చేసి దానిని రూపుమాపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా మాజీ కౌన్సిలర్లు కబీర్ దాస్ అనిత నర్సింహులు, శరద సురేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుకన్య భీమ్,జిల్లా జనరల్ సెక్రటరీ యేసు,సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, డి.అర్.శ్రీధర్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,కోటేష్, పటేల్ శ్రీనివాసులు,మాల మహానాడు శ్రీనివాసులు,టిఎస్ఆర్ జగదీష్, పెదొడ్డి రామకృష్ణ,సద్దనోముపల్లి గోపాల్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సింహులు, సంకటి రాజేష్ కుమార్, జగదీష్, రవి,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,ఓబులోనిపల్లి పరుష, ఆంజనేయులు, రంజిత్,మధు తదితరులు ఉన్నారు...

కాకతీయ పాఠశాలలో..

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకతీయ పాఠశాలలో ఎంతో అంగరంగ వైభవంగా ఆటపాటలతో నృత్యాలతో కేక్ కటింగ్ లతో ఎంతో ఆహ్లాద భరితంగా పండుగ వాతావరణంతో మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. మహిళలు అన్ని రంగాల్లో వారి ప్రాధాన్యతను చూపిస్తున్నారు ఇదే విధంగా ప్రతి ఒక్క మహిళ అన్నింటిలో రాణించాలి అని పాఠశాల డైరెక్టర్ సువర్ణ జోషి ప్రియాంక మహిళమనులకు సందేశాన్ని ఇవ్వడం జరిగింది. క్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సీమ జేమ్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ప్రతి ఒక్క మహిళలో తనకంటూ నిగుడు క్రితమైన సృజనాత్మకతను వెలికి తీసేలా తమ ఉనికిని చాటుకొనేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు నేటి మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పాఠశాల మహిళలు హర్షం వ్యక్తం చేశారు ఆటలలో గెలిచిన మహిళా మణులకు పాఠశాల డైరెక్టర్లు సువర్ణ జోషి ప్రియాంక కురువ గారు బహుమతుల ప్రధానం చేశారు.



అలంపూర్‌లో



గట్టులో..



ఇటిక్యాలలో..

గద్వాల ఎమ్మెల్యేగా కొనసాగడం అనైతికం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



జిల్లా ప్రజలకు మహిళలకు, నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక,అభ్యున్నతికై మనమందరం అండగా నిలబడాలని ఆయన కోరారు. నిన్న గద్వాలలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ఆధ్వర్యంలో వేసిన ఫ్లెక్సీలలో ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో, మరొకవైపు మంత్రి జూపల్లి కృష్ణారావు ఫోటో వేయడం జరిగిందని, నిన్న జరిగినటువంటి కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమం కానప్పటికీ, స్థానిక ఎమ్మెల్యే ఆహ్వానంతో ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారని తెలిపారు. గత నెలల్లో స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నాకు కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని, నా ఫోటోను కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్యానర్ లో వాడుకుంటున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ లో సంతకం లేకుండా ఫిర్యాదు చేసిన విషయం అందరికీ తెలిసిందేనని, నిన్న జరిగినటువంటి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు స్వయంగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి గారు వేసిన ఫ్లెక్సీలో ఒకవైపు ముఖ్యమంత్రి మరొకవైపు మంత్రి జూపల్లి కృష్ణారావు గారి ఫోటో వేయడం జరిగిందని, మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారిక కార్యక్రమం లేకున్నా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర సొంతంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారని జిల్లా ప్రజలకు గుర్తు చేశారు. ముఖ్యంగా గద్వాల జిల్లా ప్రజలు ఎవరు ఏమి చేయరనే ప్రజలను మభ్యపెడుతూ, అధికారం,డబ్బు ఉందన్న బలంతో అహంకార ధోరణితో గద్వాల ఎమ్మెల్యే మూర?త్వంగా ప్రవర్తిస్తున్నారని, ఎమ్మెల్యే దీనికి సమాధానం చెప్పాలన్నారు. ఒక వైపేమో నేను కాంగ్రెస్ పార్టీలో లేను, బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నానని, ఆయనే స్వయంగా ప్రకటనలు చేస్తూ, నా అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలపై చర్యలు తీసుకోవాలని పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటే మరి ఇప్పుడు స్వయానా మీ సతీమణి బండ్ల జ్యోతి సీఎం రేవంత్ రెడ్డి ఫోటోతో పాటు, ఎంపీ మల్లు రవి, మంత్రి జూపల్లి కృష్ణారావు ఫోటో వేశారని మరి ఇప్పుడు మీ సతీమణి బండ్ల జ్యోతి పై ఫిర్యాదు చేస్తారా? దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నేను కాంగ్రెస్ పార్టీలో లేను బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నానని ప్రకటనలు చేస్తున్న ఎమ్మెల్యే మాటలన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు సమర్థిస్తున్నారని, మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా అధికారిక పార్టీలో లేని గద్వాల ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనడానికి కారణమేంటో బహిరంగంగా సమాధానం చెప్పాలని కోరారు. మాయమాటలతో బూటకపు రాజకీయాలతో ప్రజలను వాడుకోవద్దని, బిఆర్ఎస్ పార్టీ వేసిన పార్టీ ఫిరాయింపు కేసులో తప్పించుకోవడానికి గద్వాల ఎమ్మెల్యే నాటకం ఆడుతున్నాడని రాబోయే ఉపఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో జిల్లా ప్రజలు బుద్ధి చెప్తారని తెలిపారు.

జోరుగా సాగుతున్న ఊరుకొండ సంత..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నేతాజీ చౌక్ వద్ద నూతనంగా ప్రారంభమైన వారాంతపు సంత రెండో వారం జోరుగా సాగుతుంది. శనివారం ఊరుకొండ సంతలో భాగంగా వ్యాపారస్తులు, చిన్నచిన్న దుకాణదారులు సంతలో తమ వ్యాపారాన్ని పెద్ద సంఖ్యలో సాగిస్తున్నారు. దీంతో ఊరుకొండ మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల వ్యాపారస్తులు, ప్రజలు తమకు అందుబాటులో వారాంతపు సంత కొనసాగడం వల్ల ఎంతో ఉపయోగంగా ఉందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నిత్యవసరలకు, కూరగాయలకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఊరుకొండ మండల కేంద్రంలోనే వారాంతపు సంత ప్రారంభించడం అభినందనీయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

గుండాల జాతరకు తీసుకెళ్లలేదని విద్యార్థి ఉరేసుకొని మృతి ..

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని గుండాల అంబరామా లింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల జాతరకు తీసుకెళ్లలేదని మనస్థాపంతో ఓ విద్యార్థి అమ్మమ్మ ఇంటిలో ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వెల్దండ ఎస్సై కురుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం శనగల గట్టు తండాకు చెందిన రాత్లావత్ దేన్య కుమారుడు రాత్లావత్ రిషి(9) అనే విద్యార్థి వెల్దండ మండలం అల్లం తోటబాయి అమ్మమ్మ తాత పంతు , గన్సీ వద్ద ఉంటూ 2 వ తరగతి చదువుతున్నాడు. గత వారం రోజులుగా జరుగుతున్న గుండాల జాతర కు తీసుకువెళ్లాలని అమ్మమ్మ తాతాలను అడిగాడు. జాతరకు తీసుకెళ్తానంటూ తీసుకు వెళ్తలేరని మనస్థాపానికి గురైన రిషి అనే విద్యార్థి అమ్మమ్మ ఇంటిలో శనివారం మధ్యాహ్నం 1 గంట సమయంలో ఇంట్లోకి వెళ్లి ఉరి వేసుకున్నట్లు తెలిపారు. అమ్మమ్మ ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందాడని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.